


# చైతన్యరథం


సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**విపక్ష నేత కుల ప్రసంగాలు?**

- కుల, మత, ప్రాంతీయ విద్వేష ప్రసంగాలు చట్ట విరుద్ధం, జాతి విద్రోహం
- మాజీ సీఎం.. విపక్ష నేత నోట పదే పదే ఈ విద్వేష, దిగజారుడు ప్రసంగాలు ఎందుకు వస్తున్నాయి?

4



## జూన్ 21న మహా'యోగం'!

- రికార్డులను తిరగరాస్తూ.. అంతర్జాతీయ యోగా డే
- రెండు గిన్నీస్‌లు, 22 ప్రపంచ రికార్డుల సాధన లక్ష్యం
- విశాఖ వేదికగా ఆర్కే బీచ్‌నుంచి భోగాపురం వరకూ ఏర్పాట్లు
- ప్రధాని మోదీ హాజరుకానుండటం మహద్భాగ్యం
- యోగాంధ్రను సక్సెస్ చేయాలని సీఎం చంద్రబాబు పిలుపు

3

### ఎవరి శక్తిమేరకు వాళ్లు

# ప్రాజెక్టులు కట్టుకుందాం...




- గోదావరి జలాలను రెండు తెలుగు రాష్ట్రాలూ వాడుకుందాం
- సముద్రంలో కలిసే నీళ్ల వాడకంపై వివాదమెందుకు?
- రెండు తెలుగు రాష్ట్రాలూ నెంబర్ వన్‌గా ఉండాలన్నదే నా లక్ష్యం
- కృష్ణా జలాల యాగీపై సీఎం చంద్రబాబు ఉద్ఘాటన

2

### 19 ప్రాజెక్టులు..

# 28.5వేల కోట్ల పెట్టుబడులు!

- 30,270మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- ఆమోదం తెలిపిన 7వ ఎస్ఐపీబీ సమావేశం
- వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలు పెడితే మరింత ప్రోత్సాహం
- యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పన ప్రధానాంశం కావాలి
- అన్ని ప్రాంతాల్లో పరిశ్రమలు.. అభివృద్ధి వికేంద్రీకరణే లక్ష్యం
- పర్యాటకం, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్.. అభివృద్ధికి చోదకాలవ్వాలి
- ఎస్ఐపీబీ సమావేశంలో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం




3

### చంపమంటూ ప్లకార్డుల ప్రదర్శనా?

# జగన్‌కు ఇలాంటి మానసిక స్థితేమిటి?

- హింస ప్రేరేపించేలా జగన్ పరామర్శ యాత్రలు
- కొట్టండి, చంపండి, వార్ డిక్లేర్ అంటూ నినాదాలా?
- సినిమాల తరహాలో నిజ జీవితంలోనూ చంపేస్తారా
- తప్పుడు రాజకీయాలు చేస్తే తాట తీస్తా
- సీఎం చంద్రబాబు ఆగ్రహం
- మీరు మారితే సమాజం హర్షిస్తుందని హితవు

2




# అమరావతిలో స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి సహకరించండి



- ఏపీని స్పోర్ట్స్‌హబ్‌గా మార్చేందుకు చేయూతనివ్వండి
- తిరుపతిలో శాయ్ రీజనల్ సెంటర్ ఏర్పాటు చేయండి
- కేంద్ర క్రీడల మంత్రి మన్సుఖ్ మాండవీయకు మంత్రి లోకేష్ వినతి

4

# ప్రభుత్వ కార్యకలాపాలు, విద్యలో ఏఐ టూల్స్ వినియోగం

- బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో మంత్రి లోకేష్ చర్చ
- ఉన్నత విద్యలో సంస్కరణలు, సాంకేతిక మద్దతుపై సమీక్ష
- నైపుణ్య శిక్షణ, గ్లోబల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ స్థాపనకు సహకారంపై ఒప్పందం



4

# 19 ప్రాజెక్టులు..
# 28.5వేల కోట్ల పెట్టుబడులు!

- 30,270మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- ఆమోదం తెలిపిన 7వ ఎస్ఐపీబీ సమావేశం
- వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలు పెడితే మరింత ప్రోత్సాహం
- యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పన ప్రధానాంశం కావాలి
- అన్ని ప్రాంతాల్లో పరిశ్రమలు.. అభివృద్ధి వికేంద్రీకరణే లక్ష్యం
- పర్యాటకం, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్.. అభివృద్ధికి చోదకాలవ్వాలి
- ఎస్ఐపీబీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం
- ఎస్ఐపీబీ వివరాలన్నీ ఆన్‌లైన్ పోర్టల్‌లో పెట్టాలని సూచన



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టిన పరిశ్రమలు, ప్రాజెక్టులకు అదనపు ప్రోత్సాహకాలు ఇస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. పరిశ్రమలు ఏర్పాటైతే ఆయా ప్రాంతాలూ అభివృద్ధి అవుతాయని.. స్థానికులకు ఉపాధి లభిస్తుందని తద్వారా అన్నిచోట్లకూ సంపద విస్తరిస్తుందన్నారు. సచివాలయంలో గురువారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన 7వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం జరిగింది. సమావేశంలో మొత్తం 19 ప్రాజెక్టులకు సంబంధించి రూ.28,546 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ఎస్ఐపీబీ ఆమోదం తెలిపింది. ఈ పెట్టుబడుల ద్వారా 30,270మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రానున్నాయి. ఇప్పటి వరకూ జరిగిన 7వ ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ.5,34,684 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. తద్వారా 4.73,969 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### అన్ని ప్రాంతాలు సమానాభివృద్ధి

రాష్ట్రంలో ఏర్పాటయ్యే పారిశ్రామిక ప్రాజెక్టుల్లో స్థానికులకే ఎక్కువ ఉద్యోగాలు దక్కాలని, అందుకు యువతకు అవసరమైన నైపుణ్యాభివృద్ధి కల్పన కూడా ప్రధానాంశం కావాలని సీఎం స్పష్టం చేశారు. అన్ని ప్రాంతాల్లోనూ సమానాభివృద్ధి జరగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు అన్ని ప్రాంతాల్లోనూ సమానంగా ఏర్పాటయ్యేలా ప్రణాళిక చేస్తున్నట్టు వెల్లడించారు. భూములు తీసుకున్న సంస్థలు నిర్దేశిత గడువులోగా యూనిట్లను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ విషయంలో ఆయా సంస్థల ప్రతినిధులతో చర్చించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లోనూ ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని.. వీటిని వినియోగించుకుని వన్ ఫ్యామిలీ- వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కింద ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవకాశం కల్పించాలని సీఎం చంద్రబాబు సూచించారు. మరోవైపు రాష్ట్రంలో ఏర్పాటయ్యే పరిశ్రమలు, ప్రాజెక్టులు, పెట్టుబడులు, కల్పించే ఉద్యోగాలకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో పొందుపర్చాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అలాగే క్లస్టర్ల వారీగానూ ఈ పరిశ్రమల మ్యాపింగ్ జరగాలని సీఎం అధికారులకు సూచించారు.


### ఇకనుంచి నెలకు రెండు ఎస్ఐపీబీ సమావేశాలు

పర్యాటకం, ఐటీ, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు అభివృద్ధికి చోదకంగా మారాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఈ రంగాల్లో అపారమైన అవకాశాలు ఉన్నాయని.. వీటిని వినియోగించుకుని ఔత్సాహికులు పరిశ్రమలు ఏర్పాటు చేసేలా ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి సూచించారు. పోలవరం ప్రాజెక్టుతోపాటు పాపికొండలవద్ద బోట్ టూరిజంలాంటి ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే విశాఖతోపాటు రాష్ట్రంలోని ఇతర తీరప్రాంతాల్లో లగ్జరీ బోట్, క్రూజ్ షిప్‌లను ఆపరేట్ చేసేలా ఆయా సంస్థలతో చర్చించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రంలో ఆతిథ్యరంగంలో ఒప్పందం చేసుకున్న వివిధ సంస్థలు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసేలా చూడాలని సూచించారు. వివిధ పారిశ్రామిక ప్రాజెక్టుల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. ఇకనుంచి ప్రతి నెలలో రెండు ఎస్ఐపీబీ సమావేశాలు జరగాలని, ఏడాదికి కనీసం 25 సమావేశాలు జరిగేలా కార్యాచరణ ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు.

### 7వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదించిన పెట్టుబడుల వివరాలు

- రేమండ్ రూ.1,201 కోట్లు, 6,571 మందికి ఉద్యోగాలు (వివిధ ప్రాంతాల్లో)
- జి.ఇన్ఫ్రా ప్రెసీజియన్స్ లిమిటెడ్ రూ.1150 కోట్లు, 299 మందికి ఉద్యోగాలు (అనంతపురం)
- సంగం డెయిరీ ప్రైవేట్ లిమిటెడ్ రూ.130 కోట్లు, 400మందికి ఉద్యోగాలు, ఉపాధి (తిరుపతి)
- కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.1583 కోట్లు, 8000 ఉద్యోగాలు -3 దశల్లో (విశాఖపట్నం)
- 3ఎఫ్ ఆయిల్ పామ్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.224 కోట్లు, 750మందికి ఉద్యోగాలు (తూర్పు గోదావరి)
- ఏబీఐఎస్ ప్రొటీన్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.350 కోట్లు, 790మందికి ఉద్యోగాలు (చిత్తూరు)
- రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ 1622 కోట్లు, 1200మందికి ఉద్యోగాలు (ఓర్వకల్లు)
- మెల్గాన్ లైజర్స్ అండ్ ఎంటర్టైన్మెంట్ ఎల్ఎల్పీ రూ.225 కోట్లు, 350మందికి ఉద్యోగాలు (ఏలూరు)
- పావని హోటల్స్ లెమన్ ట్రీ ప్రీమియర్ రూ.80 కోట్లు, 300మందికి ఉద్యోగాలు (తిరుపతి)
- గ్రీన్ పార్క్ హోటల్స్ అండ్ రిసార్ట్స్ లిమిటెడ్ రూ.145 కోట్లు, 250మందికి ఉద్యోగాలు (అమరావతి)
- బెర్రీ అల్లోస్ లిమిటెడ్ రూ.573 కోట్లు, 320మందికి ఉద్యోగాలు (శ్రీ సత్యసాయి జిల్లా)
- చింతా గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ రూ.2,323 కోట్లు, 540మందికి ఉద్యోగాలు (కడప)
- అదానీ రెన్యువబుల్ ఎనర్జీ ఫిఫ్టీ వన్ లిమిటెడ్ రూ.8,010 కోట్లు, 3,500 మందికి ఉద్యోగాలు (కడప)
- చానల్ ప్లే రూ.80 కోట్లు, 1100 మందికి ఉద్యోగాలు (కొప్పర్తి)
- అదానీ హైడ్రో ఎనర్జీ ఫోర్ లిమిటెడ్ అండ్ అదానీ హైడ్రో ఎనర్జీ వన్ లిమిటెడ్ రూ.10,900 కోట్లు, 7,000 మందికి ఉద్యోగాలు (రాష్ట్రంలోని వివిధ జిల్లాలు)
- బీపీసీఎల్ అండ్ కేఎస్ఎస్ఎల్, ఎల్టీ ఎలక్ట్రానిక్స్, కృష్ణపట్నం పవర్ కార్పొరేషన్‌లో అదనపు పెట్టుబడులు, మార్పులకు సంబంధించిన ప్రతిపాదనలు ఉన్నాయి.

# చంపమంటూ ప్లకార్డుల ప్రదర్శనా?



- జగన్‌కు ఇలాంటి మానసిక స్థితేమిటి?
- హింస ప్రేరేపించేలా జగన్ పరామర్శ యాత్రలు
- కొట్టండి, చంపండి, వార్ డిక్లేర్ అంటూ నినాదాలా?
- సినిమాల తరహాలో నిజ జీవితంలోనూ చంపేస్తారా
- తప్పుడు రాజకీయాలు చేస్తే తాట తీస్తా
- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆగ్రహం
- మీరు మారితే సమాజం హర్షిస్తుందని హితవు

అమరావతి (చైతన్య రథం): రప్పా రప్పా నరకటమనే పదాన్ని సినిమా డైలాగులుగా చెబుతున్న జగన్.. సినిమాల్లో మనుషుల్ని చంపారని నిజ జీవితంలోనూ చంపేస్తారా? అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు. జగన్‌కు ఇలాంటి మానసిక స్థితి ఏమిటని ప్రశ్నించారు. పల్నాడు పర్యటన అనుమతులను జగన్ ఉల్లంఘించారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వైకాపా అరాచకాలపై మండిపడ్డారు. రాష్ట్రంలో రౌడీయిజం, హింసను ప్రేరేపించేలా జగన్ పరామర్శ యాత్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. 'పోలీసులు ఇచ్చిన పర్యటన అనుమతులన్నీ జగన్ ఉల్లంఘించారు. ఇరుకు సందుల్లో సమావేశాలు నిర్వహించారు. తొక్కిసలాట జరిగింది. హింసను ప్రోత్సహించి పోలీసులపై నిందలు మోపారు. కొట్టండి, చంపండి అంటూ ప్లకార్డుల ప్రదర్శనతో ఆనందిస్తున్నారు. దేశంలోని ఏ రాజకీయనాయకుడికి, రాజకీయ పార్టీకి ఈ తరహా పోకడలు లేవు. సమాజంలో ఇలాంటి పోకడలు చాలా ప్రమాదకరం' అని సీఎం చంద్రబాబు నాయుడు ఆందోళన వ్యక్తం చేశారు. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్‌లు, రౌడీలకు విగ్రహాలు పెడుతున్నారు. భవిష్యత్తును తీర్చిదిద్దే నాయకుడి గురించి ఆలోచించాలి. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అరాచకాలపై చర్యలు తీసుకుంటాం. మీరు మారాలి.. లేకపోతే ప్రజలు మార్చాలి. మీరు మారండి.. మారితే సమాజం అంగీకరిస్తుంది. తప్పుడు పనులతో అతలాకుతలం చేస్తామంటే సరికాదు. రాజకీయం చేస్తే వదిలిపెట్టను. తాట తీస్తా. ఏడాది క్రితం చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ఇప్పుడు పరామర్శా? వైకాపా ప్రభుత్వ హయాంలోనే నాగమల్లేశ్వరరావు చనిపోయారు. కూటమి ప్రభుత్వం ఏర్పడక ముందే ఆ వ్యక్తి చనిపోయారు. వైకాపా నేతల వాహనం ఢీకొని చనిపోతే పట్టించుకోరా? రౌడీయిజం చేయాలని అందరికీ మార్గదర్శనం చేస్తున్నారు" అని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. విగ్రహాలు పెట్టి రౌడీలు, గంజాయి స్మగ్లర్లను హీరోలుగా మారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రౌడీయిజం చేయాలని అందరికీ మార్గదర్శనం చేస్తున్నారు. ఇలాంటి వాళ్లు రోడ్డు పైకి వస్తే భయంకర పరిస్థితులు వస్తాయి.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. వైసీపీ నేతల వాహనం ఢీకొని వ్యక్తి చనిపోతే పట్టించుకోరా.?" అని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు కాపాడటమే కూటమి ప్రభుత్వానికి ప్రాధాన్యమని, భవిష్యత్‌ను తీర్చిదిద్దే నాయకుడి గురించి ప్రజలు ఆలోచించాలని సీఎం స్పష్టం చేశారు.

# జూన్ 21న మహా‘యోగం’!


- రికార్డులను తిరగరాస్తూ.. అంతర్జాతీయ యోగా డే
- రెండు గిన్నీస్‌లు, 22 ప్రపంచ రికార్డుల సాధన లక్ష్యం
- విశాఖ వేదికగా ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకూ ఏర్పాట్లు
- ప్రధాని మోదీ హాజరుకానుండటం మహద్భాగ్యం
- యోగాంధ్రను సక్సెస్ చేయాలని సీఎం చంద్రబాబు పిలుపు




అమరావతి (చైతన్య రథం): విశాఖ వేదికగా 21న అంతర్జాతీయ యోగా డేను ఘనంగా నిర్వహించుకుందామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. రెండు గిన్నీస్ రికార్డులు, మొత్తం 22 ప్రపంచ రికార్డుల సాధన లక్ష్యంగా యోగా డేను తలపెట్టామన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ హాజరుకానున్న కార్యక్రమాన్ని ప్రపంచం గుర్తుంచుకునేలా నిర్వహించనున్నట్టు స్పష్టం చేశారు. సచివాలయంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో యోగా డే కార్యక్రమానికి సంబంధించిన వివరాలను సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. 25 వేలమంది గిరిజన విద్యార్థులు 108 నిముషాలపాటు సూర్య నమస్కారాలు చేస్తారని తెలిపారు. ఎక్కువమంది ఒకేచోట చేయడంతోపాటు ఎక్కువమంది ఒకేసారి సూర్య నమస్కారాలు చేసి రెండు గిన్నీస్ రికార్డులను సాధించడమే లక్ష్యంగా కార్యక్రమం జరుగుతుందన్నారు. విశాఖలోని రామకృష్ణా బీచ్‌నుంచి భోగాపురం వరకూ 26 కిలో మీటర్ల మేర విస్తృత ఏర్పాట్లు చేశామన్నారు. ఆర్కే బీచ్ వేదికగా మొత్తం 3.19 లక్షలమంది ఒకేచోటు నుంచి యోగా చేసేలా ఏర్పాట్లు చేశామన్నారు. యోగా డే రోజున విశాఖ సహా రాష్ట్రంలో 1.3 లక్షల ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. దేశంలో, ప్రపంచవ్యాప్తంగా 8 లక్షల ప్రాంతాల్లో ఒకేసారి ప్రజలు పాల్గొంటారన్నారు. దీనిపై సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... “యోగా డేలో పాల్గొనేందుకు 2 కోట్లమంది రిజిస్ట్రేషన్ చేసుకుంటారని అనుకున్నాం. అంచనాలకుమించి 2.39 కోట్లమంది రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. మే 21నుంచి జూన్ 21 వరకూ నెలపాటు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించాం. పర్యాటక ప్రాంతాలు, ఇతర ముఖ్యమైన ప్రాంతాలతోపాటు గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకూ 15 వేల పైచిలుకు యోగా పోటీలు నిర్వహించాం. కార్యక్రమం నిర్వహణకు 5451మంది మాస్టర్ ట్రైనర్లు వచ్చారు. నెలపాటు నిర్వహించిన వేర్వేరు యోగా కార్యక్రమాలకు సంబంధించి 1,05,58,299 మందికి సర్టిఫికెట్లు కూడా జారీ అయ్యాయి. యోగాలో పాల్గొనే వారందరికీ ఆధార్‌తో అనుసంధానించి ప్రతీ ఒక్కరికి క్యూ ఆర్ కోడ్ జారీ చేశాం. యోగా చేసేందుకు వేర్వేరు ప్రాంతాలనుంచి వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా వాహనాలు ఏర్పాటు చేస్తున్నాం. యోగా కార్యక్రమం ప్రణాళికా ప్రకారం నిర్వహించేందుకు ఒక్కో కంపార్ట్‌మెంట్‌కు వెయ్యిమంది చొప్పున ఉండేలా 326 కంపార్ట్‌మెంట్‌లు సిద్ధం చేశాం. యోగా డేలో పాల్గొనే వారందరికీ 3.32 లక్షల టీ షర్టులు, 5 లక్షల యోగా మ్యాట్‌లు సిద్ధం చేశాం. అలాగే ఉదయం పూట కార్యక్రమం జరుగుతున్న రీత్యా టాయిలెట్లకు కూడా ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు జరిగాయి. యోగా ఫర్ వన్ ఎర్త్ వన్ హెల్త్ థీమ్‌తో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. 9 తరగతి నుంచి విద్యార్థులకు యోగా సిలబస్ చేర్చేలా కార్యాచరణ చేస్తాం. పాఠశాలల్లో వారానికి ఒకటీ రెండుసార్లు యోగా తరగతులుండేలా ఆలోచన చేస్తున్నాం. యోగా డీమ్డ్ యూనివర్సిటీ ఏర్పాటుపైనా ఆలోచన చేస్తున్నాం” అని సీఎం చంద్రబాబు వెల్లడించారు. జూన్ 21 ఉదయం 6.30 గంటల నుంచి 8 గంటల వరకూ యోగా డే కార్యక్రమం జరుగుతుందని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

## ఎవరి శక్తిమేరకు వాళ్లు ప్రాజెక్టులు కట్టుకుందాం...

- గోదావరి జలాలను రెండు తెలుగు రాష్ట్రాలూ వాడుకుందాం
- సముద్రంలో కలిసే నీళ్ల వాడకంపై వివాదమెందుకు?
- రెండు తెలుగు రాష్ట్రాలూ నెంబర్ వన్‌గా ఉండాలన్నదే నా లక్ష్యం
- కృష్ణా జలాల యాగీపై సీఎం చంద్రబాబు ఉద్ఘాటన





అమరావతి (చైతన్య రథం): సముద్రంలో కలిసే నీటి వాడకంపై సమస్య సృష్టించడం ఎంతవరకు సమంజసమని ఏపీ సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. గురువారం అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో.. బనకచర్ల ప్రాజెక్టుపై తెలంగాణా లేవనెత్తిన అభ్యంతరంపై సమాధానమిచ్చారు. గోదావరి నీళ్లను ఇరు రాష్ట్రాలు వాడుకుంటున్నాయని, పోలవరం తప్ప మిగతావన్నీ అనుమతిరాని ప్రాజెక్టులేనని గుర్తు చేశారు. గతంలో కృష్ణా బ్యారేజ్‌పై ఇరు రాష్ట్రాల సిబ్బంది గొడవ పడ్డారు. గవర్నర్ వద్ద కూర్చొని సమస్య పరిష్కరించుకున్నాం. “మనం మనం కొట్లాడుకుంటే ఎవరికి లాభం? తెలంగాణపై ఎప్పుడైనా గొడవ పడ్డానా? కృష్ణాలో తక్కువ నీటిపై గొడవ పడితే లాభం లేదు. కొత్త ట్రైబ్యునల్ వచ్చాక కేటాయింపుల మేరకు ముందుకెళ్లాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నేనే చాలా ప్రాజెక్టులు మొదలుపెట్టాను. దేవాదుల, కల్వకుర్తి ప్రాజెక్టులు నేనే మొదలు పెట్టాను. ఎల్లంపల్లి ప్రాజెక్టుపై వివాదం వస్తే అసెంబ్లీలో పోరాడాం. కాళేశ్వరం గురించి ఎప్పుడూ నేను అభ్యంతరం చెప్పలేదు. రెండు తెలుగు రాష్ట్రాలు కలిసి వాడుకునే నీటిపై ఎందుకు వివాదాలు పెట్టుకోవాలి. సముద్రంలో కలిసే నీటి వాడకంపై చట్టబద్ధత కావాలంటే కేంద్రంతో చర్చిద్దాం. సముద్రంలో కలిసే నీటి వాడకంపై సమస్య సృష్టించడం ఎంతవరకు సమంజసం? రెండు రాష్ట్రాల జల వివాదాలవల్ల ఎలాంటి లాభం లేదు. వివాదం సృష్టిస్తే ప్రజలను మభ్యపెట్టడమే అవుతుంది. ఈ అంశంపై పోరాటాలు అక్కర్లేదు. ప్రాజెక్టులు కట్టి నీళ్లు తీసుకోండి. ఎవరు వద్దన్నారని ముఖ్యమంత్రి నిలదీశారు. రెండు తెలుగు రాష్ట్రాలు నెంబర్ వన్‌గా ఉండాలన్నదే తన లక్ష్యమని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు.




## విపక్ష నేత కుల ప్రసంగాలు?

**గుణంలేనివాడు కులం గొడుగు పడతాడు**
**మానవత్వం లేనివాడు మతం ముసుగు వేస్తాడు**
**పసలేనివాడు ప్రాంతం ఊసెత్తుతాడు**
**జనులంతా ఒక కుటుంబం - జగమంతా ఒక నిలయం**
**- గుర్రం జాషువ**

- కుల, మత, ప్రాంతీయ విద్వేష ప్రసంగాలు చట్ట విరుద్ధం, జాతి విద్రోహం.
- మాజీ సీఎం.. విపక్ష నేత నోట పదే పదే ఈ విద్వేష, దిగజారుడు ప్రసంగాలు ఎందుకు వస్తున్నాయి?
- టెర్రరిస్టులకు, క్రిమినల్స్‌కు, మాఫియాలకు కులాలు ఆపాదించడమేమిటి?
- తెనాలిలో రౌడీ షీటర్లకు కులాలు, మతాల రంగు జగన్ ఎందుకు పూశారు?
- సత్తెనపల్లెలో సందర్భ శుద్ధి లేకుండా కుల ప్రసంగాలు ఎందుకు చేశారు?
- అమరావతి ప్రాంతంపై కళంక చర్చ జరిపినవారినెందుకు రక్షిస్తున్నారు?
- స్వాతంత్ర్యానంతరం కమ్మ మంత్రి లేనిది ఒక్క జగన్ మంత్రివర్గమే కదా?
- నేడు సత్తెనపల్లెల్లో కమ్మవారిపై మొసలి కన్నీరు కార్చడం కపటం కాదా?
- నేరస్థుల విషయంలో చంద్రబాబు కులాలు, మతాలు, ప్రాంతాలు చూడరు. తెలుగు వారిని అగ్రస్థానంలో నిలబెట్టడమే ఆయన లక్ష్యం.
- అభివృద్ధిలో జగన్ చంద్రబాబుతో పోటీపడలేరు. సంక్షేమంలో కూడా కూటమి ప్రభుత్వానిదే పైచేయి అయ్యింది. పైగా, జగన్ మోసకారి సంక్షేమాన్ని పేదలు గుర్తించారు. సామాజిక న్యాయం చేయడంలో చంద్రబాబును మించినవారు లేరు.
- మద్యం కుంభకోణం కమ్ముకొస్తోంది. వివేకా హత్యపై డాక్టర్ సునీత సీబీఐ వెంటపడుతున్నది. సీబీఐ, ఈడీ కేసులపై సీబీఐ కోర్టు విచారణ నెత్తిమీద ఉంది. చాలామంది వైసీపీని వదలి వెళ్తున్నారు.
- 2029 ఎన్నికల్లో కూటమి తిరిగి అధికారంలోకి వచ్చే సూచనలు బలంగా కనబడుతున్నాయి.
- ఈ స్థితిలో ఫ్రస్టేషన్‌కు గురైన జగన్.. అతని మాఫియాలు దోపిడీ దుడ్డు వెదజల్లి గంజాయి తండాలలో అరాచక యాత్రలు చేస్తున్నారు.
- కుల, మత, ప్రాంతీయ విద్వేషాల కుట్రలకు ఒడిగట్టారు. వివేకా హత్య, కోడికత్తి, గులకరాయి, ప్రకాశం బ్యారేజ్ కూల్చివేతకు బోటు కుట్రలాంటివి చేస్తారు. ప్రజలు, ప్రజాస్వామ్య పార్టీలు, పోలీసు యంత్రాంగం సదా అప్రమత్తంగా ఉండాలి. మాఫియాల బారి నుండి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి. స్వర్ణాంధ్రను సాధించుకోవాలి.



- గురజాల మాల్యాద్రి,
చైర్మన్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

# అమరావతిలో స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి సహకరించండి

- ఏపీని స్పోర్ట్స్‌హబ్‌గా మార్చేందుకు చేయూతనివ్వండి
- తిరుపతిలో శాయ్ రీజనల్ సెంటర్ ఏర్పాటు చేయండి
- కేంద్ర క్రీడల మంత్రి మన్సుఖ్ మాండవీయకు మంత్రి లోకేష్ వినతి





న్యూఢిల్లీ (చైతన్యరథం): అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించే స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి సహకారం అందించాలని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడలు, కార్మిక, ఉపాధి శాఖల మంత్రి మన్సుఖ్ మాండవీయను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ కోరారు. న్యూఢిల్లీలో కేంద్రమంత్రి మన్సుఖ్‌తో గురువారం లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... అమరావతిలో రాజధాని నిర్మాణపనులు శరవేగంగా కొనసాగుతు న్నాయి, స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. క్రీడల అభివృద్ధికి ఏపీ ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తోంది. ప్రపంచస్థాయి శిక్షణ, సౌకర్యాలను కల్పించ డం, జాతీయ, అంతర్జాతీయ వేదికలపై వివిధ క్రీడా విభాగాల్లో అథ్లెట్లకు మద్దతు నివ్వడం స్పోర్ట్స్ సిటీ ప్రధాన లక్ష్యం. ఆంధ్రప్రదేశ్‌ను స్పోర్ట్స్ హబ్‌గా మార్చడానికి సహకారం అందించండి. రాష్ట్రంలోని పాఠశాలలు, గ్రామ స్థాయి నుంచి క్రీడల అభివృద్ధికి చేయూత నందించండి. కేంద్ర క్రీడల మంత్రిత్వశాఖ ఆధ్వర్యాన గుంటూరు సమీపాన నాగార్జున యూని వర్సిటీలో అథ్లెటిక్స్, ఆర్చరీ, వెయిట్ లిఫ్టింగ్.. కాకినాడ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్స్‌లో హాకీ, షూటింగ్‌లకు సంబంధించి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లను ఏర్పాటు చేయండి. ఖేలో ఇండియా పథకంలో క్రీడా మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా 39 ప్రాజెక్టులకు సంబంధించి రూ.341.57 కోట్లతో ఏపీ ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలకు త్వరితగతిన ఆమోదం తెలపండి.

తిరుపతిలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎస్ఏఐ-శాయ్) రీజనల్ సెంటర్‌ను ఏర్పాటుచేయండి. ఖేలో ఇండియాలో భాగంగా అథ్లెటిక్స్, రెజ్లింగ్ స్టేట్ లెవల్ సెంటర్‌ను తిరుపతిలో నెలకొల్పండి. రాష్ట్రంలోని 26 జిల్లాల్లో జిల్లాస్థాయి ఖేలో ఇండియా సెంటర్లను ఏర్పాటుచేయండి. దేశవ్యాప్తంగా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రైల్వే స్పోర్ట్స్ కన్సెషన్ పాస్‌లను మంజూరు చేయండి. ఏపీ లో ఈఎస్ఐ హాస్పిటల్స్ అభివృద్ధికి సహకరించాలని లోకేష్ విజ్ఞప్తిచేశారు. దీనికి కేంద్రమంత్రి మాండవీయ స్పందిస్తూ... ఏపీని స్పోర్ట్స్ హబ్‌గా మార్చేందుకు పూర్తిస్థాయిలో సహకరిస్తాం, ఈఎస్ఐ హాస్పిటల్స్ సేవలను మరింత విస్తృత పరుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం యువగళం పాదయాత్రపై రూపొందించిన పుస్తకాన్ని కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయకు మంత్రి లోకేష్ అందజేశారు.

## ఏపీ లా సెట్ ఫలితాలు విడుదల

- 95 శాతానికిపైగా ఉత్తీర్ణత
- విజయం సాధించిన అభ్యర్థులకు మంత్రి లోకేష్ శుభాకాంక్షలు

అమరావతి (చైతన్యరథం): ఏపీ లా సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. లా సెట్, పీజీఎల్ సెట్ ఫలితాలను విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ గురువారం విడుదల చేశారు. 3 నుండి 5 సంవత్సరాల లా, పీజీ లా ప్రోగ్రామ్‌లలో మొత్తం 95 శాతం కంటే 95 శాతానికి పైగా ఉత్తీర్ణత నమోదయినట్టు ఎక్స్ వేదికగా మంత్రి లోకేష్ వెల్లడించారు.టాపర్లుగా మరోసారి అమ్మా యిలే సత్తా చాటారని ప్రశంసించారు. ఈ పరీక్ష లకు మొత్తం 27,253మంది నమోదు చేసుకోగా 20,826మంది అర్హత సాధించారని తెలిపారు. ర్యాంక్ కార్డులను cets.apsche.ap.gov.in/LAWCET/LAWCET/, మన మిత్ర వాట్సాప్ నంబర్ 9552300009 ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చున్నారు. విజయం సాధించిన అభ్యర్థులకు మంత్రి లోకేష్ శుభా కాంక్షలు తెలిపారు.

## కంచర్ల రామయ్య మృతి బాధాకరం

- వివిధ రంగాల్లో ఆయన సేవలు చిరస్మరణీయం
- మంత్రి నారా లోకేష్ సంతాపం

అమరావతి (చైతన్యరథం): ఈనాడు రామయ్యగా ప్రసిద్ధులైన ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల వ్యవస్థాపకులు, సీనియర్ జర్నలిస్ట్



కంచర్ల రామయ్య మృతి పట్ల విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మృతి బాధాకరం అన్నారు. వారి స్మృతికి నివాళులర్పిస్తున్నానన్నారు. బహుముఖ ప్రతిభాశాలి అయిన రామయ్య వివిధ రంగాల ద్వారా అందించిన సేవలు చిరస్మరణీయం అని కొనియాడారు. వారి కుటుంబ సభ్యులకు మంత్రి లోకేష్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ప్రభుత్వ కార్యకలాపాలు, విద్యలో ఏఐ టూల్స్ వినియోగం

- బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్‌తో మంత్రి లోకేష్ చర్చ
- ఉన్నత విద్యలో సంస్కరణలు, సాంకేతిక మద్దతుపై సమీక్ష
- నైపుణ్య శిక్షణ, గ్లోబల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ స్థాపనకు సహకారంపై ఒప్పందం



న్యూఢిల్లీ (చైతన్యరథం): బ్రిటన్ మాజీ ప్రధాని, టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్ (టిబిఐ) వ్యవస్థాపకుడు టోనీ బ్లెయిర్‌తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. న్యూఢిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో టోనీ బ్లెయిర్‌ను మంత్రి లోకేష్ కలుసుకుని పలు అంశాల పై చర్చించారు. గత ఏడాది జులై నెలలో టోనీ బ్లెయిర్‌ను మంత్రి నారా లోకేష్ ముంబాయిలో కలిశారు. ఆ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్యకలాపాలు, విద్యావ్యవస్థలో ఏఐ టూల్స్‌ను ఉపయోగించడానికి తమ సంస్థ అయిన టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్ (టిబిఐ) ద్వారా సహకరించేందుకు టోనీ బ్లెయిర్ అంగీకరించారు. ఆ మేరకు విద్యారంగంలో అధునాతన సాంకేతికతను అమలుచేయడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడానికి ఏపీ విద్యాశాఖ, టిబిఐ మధ్య 2024 డిసెంబర్‌లో ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో భాగంగా టిబిఐ విజయవాడలో తమ ఎంబెడెడ్ బృందాన్ని మోహరించి రెండు ప్రధాన అంశాలపై.. 1). ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యలో సంస్కరణలు 2). గ్లోబల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ స్థాపన... దృష్టి సారించి అభివృద్ధి చేస్తోంది. ఏపీ విద్యాశాఖ, టిబిఐ నడుమ ఒప్పందం తర్వాత ఏ మేరకు పురోగతి సాధించారనే అంశంపై ఇద్దరు నేతలు సుదీర్ఘంగా సమీక్షించారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న నైపుణ్యాభివృద్ధి ఎజెండా, స్కిల్ సెన్సస్, దేశం వెలుపల యువతకు ఉపాధి వంటి అంశాల్లో టిబిఐ సాంకేతిక మద్దతుపై ఈ సమావేశంలో చర్చించారు. గ్లోబల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ (GiGG) సలహాబోర్డులో చేరాల్సిందిగా టోనీ బ్లెయిర్‌ను మంత్రి లోకేష్ ఈ సందర్భంగా ఆహ్వానించారు.

నైపుణ్య శిక్షణ అంశాలు, గ్లోబల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ స్థాపనకు సహకారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ మధ్య ఒప్పందం కుదిరింది. ఆగస్టులో విశాఖపట్నంలో జరగబోయే రాష్ట్రాల విద్యామంత్రుల కాంక్లేవ్‌కు టిబిఐ భాగస్వామిగా ఉంటుందని టోనీ బ్లెయిర్ అన్నారు. ఈ సమావేశంలో విద్య శాఖ కార్యదర్శి కోన శశిధర్, టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు పాల్గొన్నారు.







## నల్లబర్లీ పొగాకు మొత్తం

# ప్రభుత్వమే కొంటుంది

- రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- ఖరీఫ్ సీజన్‌లో ప్రత్యామ్నాయ పంటలు మేలు
- వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టీకరణ
- పర్చూరులో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంత్రి



పర్చూరు (చైతన్యరథం): నల్లబర్లీ పొగాకు చివరి ఆకు వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పొగాకు రైతులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖల మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. బాపట్ల జిల్లా నియోజకవర్గ కేంద్రం పర్చూరు వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన నల్లబర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు గురువారం ప్రారంభించారు. ముందుగా పర్చూరు ప్రధాన కూడలి నుంచి మార్కెట్ యార్డ్ వరకు రైతులు నిర్వహించిన ర్యాలీలో మంత్రి పాల్గొన్నారు. మంత్రికి రైతులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రం గోదామును మంత్రి పరిశీలించారు. హెచ్‌డిఆర్, హెచ్‌డిఎం రకం బ్లాక్ బర్లీ పొగాకు క్వింటా రూ. 12వేలు, హెచ్‌డిఎక్స్ రకం పొగాకు ఒక క్వింటా రూ.ఆరు వేలు ధరతో మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మంత్రి ప్రకటించారు.

### మొదటిసారిగా ప్రభుత్వం కొనుగోలు

నల్లబర్లీ పొగాకును రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటిసారిగా కొనుగోలు చేస్తోందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులు రాజుగా ఉండాలి, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు గడించేలా అన్ని వనరులను రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తోందన్నారు. రైతుల కష్టాలన్నీ తీరుస్తున్నాం, రహదారులు, నీటి ప్రాజెక్టులు అభివృద్ధి చేస్తూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యవసాయ రంగానికి ప్రథమ ప్రాధాన్యతనిస్తున్నారని వివరించారు. 90% రాయితీపై స్ప్రింక్లర్లు, బిందు సేద్యానికి సంబంధించిన యంత్రాలను పంపిణీ చేశామన్నారు. గత ప్రభుత్వ ధాన్యం కొనుగోలు బకాయిలు రూ.1,650 కోట్లను కూటమి ప్రభుత్వం వచ్చాక చెల్లించామన్నారు. గడిచిన ఖరీఫ్, రబీ సీజన్లో రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే కొనుగోలు చేసిందన్నారు. రైతులకు 24 గంటల్లోనే డబ్బులు చెల్లించిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మిర్చి, మామిడి, కోకో, బ్లాక్ బర్లీ పొగాకు పంటలకు తీవ్ర సమస్య వచ్చిందన్నారు. మిర్చి ధర తగ్గకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణాళికా బద్ధంగా మద్దతు ధరతో కొనుగోలు చేశారన్నారు. మామిడి పంటకు మద్దతు ధరను ప్రభుత్వం కల్పించిందన్నారు. బ్లాక్ బర్లీ పొగాకు పంటను సాగు చేయాలని రైతులపై ఒత్తిడి తెచ్చిన కంపెనీలు ఇప్పుడు దిగుబడి రాగానే చేతులెత్తేశాయని ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ముందుకు వచ్చి రైతులకు అండగా నిలిచిందన్నారు. చరిత్రలో ఎక్కడా, ఎప్పుడూ లేని విధంగా ప్రభుత్వమే మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు ప్రారంభించిందన్నారు. కొనుగోలు చేసిన పొగాకును విదేశాలకు ఎగుమతి చేయాలంటే నాణ్యతను, మార్క్ ఫెడ్ నిబంధనలను రైతులు తప్పనిసరిగా పాటించాలన్నారు. పొగాకు రైతులకు సుమారుగా రూ.500 కోట్లు నగదు రానున్నదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్చూరు, చీరాల, బీకే పాలెం, గుంటూరు, ఎడ్లపాడు, గుడ్లవల్లి, పెదకాకాని ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు.

### ప్రత్యామ్నాయ పంటలు మేలు

పొగాకు రైతులు ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. ఇలాంటి దుర్భిక్ష పరిస్థితులకు రైతులు గురిగాకుండా ప్రభుత్వం నూతన విధానాలతో ముందుకు వెళుతుందన్నారు. మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటలు, భూమి, వాతావరణ సమతుల్యతను బట్టి ఎలాంటి పంటలు సాగు చేయాలో ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తుందన్నారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని, అధికారుల సూచన మేరకు రైతులు పంటల సాగు చేయాలన్నారు. ప్రభుత్వ సూచనలు పాటిస్తే భవిష్యత్తులో ఇలాంటి సమస్యలను అధిగమించవచ్చన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రైతులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రభుత్వం ఆకాంక్షిస్తుందన్నారు.

### రైతులకు అండగా ప్రభుత్వం: ఎమ్మెల్యే ఏలూరి

రైతుల ప్రయోజనాల పరిరక్షణే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకుందని పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు చెప్పారు. చివరి రైతుకు న్యాయం జరిగేలా ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినప్పుడు కొనుగోలు సాధ్యం కాదని రైతులు అపోహ పడ్డారని, అసాధ్యాన్ని తమ ప్రభుత్వం సుసాధ్యం చేసిందన్నారు. విదేశీ మరకద్రవ్యం అధికంగా వచ్చే బ్లాక్ బర్లీ పొగాకు పంటను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకుంటుందని స్పష్టం చేశారు. పర్చూరు నియోజకవర్గంలోని రైతులు అత్యధికంగా పొగాకు పంట సాగు చేశారని, వారికి ప్రభుత్వం కొండంత అండగా నిలిచిందన్నారు. తదుపరి ఏ పంట వేసుకోవాలో ప్రభుత్వం నిర్ణయం మేరకు పంటలు సాగు చేయాలన్నారు. ప్రభుత్వ ప్రణాళికతో ముందుకు సాగాలని రైతులకు సూచించారు.

రైతుల కళ్ళల్లో కన్నీరు చూడరాదనే ఉద్దేశంతో ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని వ్యవసాయ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బీ రాజశేఖర్ తెలిపారు. రైతులకు మేలు జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని మార్క్‌ఫెడ్ ఎండి మంజీర్ జిలాని సమాన్ చెప్పారు. రైతులు అప్పుల ఊబిలో చిక్కుకోకుండా ఆదుకోవటానికే ప్రభుత్వం ముందుకు వచ్చి బ్లాక్ బర్లీ పొగాకును కొనుగోలు చేస్తోందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ కమిషనర్ ఢిల్లీ రావు, వేర్ హౌసింగ్ డైరెక్టర్ సురేష్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, మార్క్‌ఫెడ్ ఏడి కరుణశ్రీ, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి రమేష్ బాబు, జిల్లా సహకారశాఖ అధికారి శ్యాంసన్, బుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జిల్లా అధికారులు, తదితర శాఖల అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## అరాచకానికి, విధ్వంసానికి మరో రూపం జగన్ రెడ్డి

- గంజాయి, బెట్టింగ్‌బ్యాచ్‌లకు పరామర్శలతో ప్రజలకు ఏ సందేశం ఇస్తున్నారు
- చంపేస్తాం, నరికేస్తాం.. నినాదాలతో ప్రజల్లో భయాందోళనలు
- వాటికి జగన్ సమర్థింపు సైకో మనస్తత్వానికి నిదర్శనం
- అధికారం చేజారాక జగన్ మానసిక స్థితిపై అనుమానాలు
- తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన మంత్రి అచ్చెన్నాయుడు

అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచకానికి,విధ్వంసానికి మరోరూపం అంటూ ఉంటే అది పులివెందుల శాసనసభ్యుడు జగన్‌రెడ్డి అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. అధికారం కోల్పోయినందుకు బాగా బాధ పడుతున్న జగన్‌రెడ్డి మాట్లాడుతున్న మాటలు చూస్తుంటే అతని మానసిక పరిస్థితి సరిగా లేదన్న అను మానం వస్తోందని ఎద్దేవాచేశారు. ఇటీవల గంజాయి బ్యాచ్, ఉన్మాదులు, బెట్టింగులకు పాల్పడే నేరగాళ్లతో జగన్‌రెడ్డి సమావేశమవుతుండటం ఇందుకు నిదర్శమన్నారు. ఏడాది క్రితం చనిపోయిన వారిని ఇప్పుడు పరామర్శించడం వంటి పనులు చేస్తున్నారని, నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారని విమర్శించారు. జగన్ చేష్టల వల్ల కార్యకర్తలు ఇబ్బంది పడి మరణిస్తున్నా తనకేం సంబంధం లేదన్నట్లు పట్టించు కోకుండా వెళ్లిపోతున్నారని మంత్రి తప్పుబట్టారు. జగన్ పర్యటన ఓదార్పులా కాకుండా పల్నాడుపై యుద్ధం ప్రకటించినట్లుగా ఉందని వ్యాఖ్యానించారు. రెంటపాళ్లలో నాగమల్లేశ్వర రావు మృతికి నూటికి నూరు శాతం జగనే కారణమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టంచేశారు. జగన్ ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించి నట్లుందని ఎద్దేవా చేశారు. “చంపేస్తాం, నరికేస్తాం” అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న వైసీపీలోని కొందరు సైకోల చేష్టలను వ్యతిరేకించాల్సింది పోయి, జగన్ చిరునవ్వు తో స్వాగతిస్తున్నారని తప్పుబట్టారు. అమా వాస్య – పౌర్ణమి కాలానికి ప్రజల్లోకి జగన్‌రెడ్డి వచ్చి నానా బీభత్సం సృష్టించి, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తు న్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌రెడ్డి సీఎంగా వ్యవహరించినప్పుడు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లను రాష్ట్రంలో తిరగనివ్వకుండా అడ్డుకున్నారని గుర్తు చేశారు. జగన్ బెదిరింపులకు ఆంధ్ర రాష్ట్రంలో భయ పడేవారెవరూ లేరని స్పష్టం చేశారు. జగన్ అనుచరు లు రౌడీ మూకల్లాగా వ్యవహరిస్తూ, పోలీసులపై జులుం ప్రదర్శించి, లెక్కలేకుండా వ్యవహరించారని, రౌడీ వ్యవస్థను రాష్ట్రమంతా తీసుకురావాలని జగన్ చూస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయకత్వంలో యావత్ ప్రపంచం మన వైపు చూసేలా 11వ అంతర్జాతీయ యోగా దినోత్స వాన్ని వైజాగ్‌లో ఘనంగా నిర్వహిస్తు న్నామని మంత్రి అచ్చెన్నాయుడు గుర్తుచేశారు.

# రప్పా రప్పా.. అని ఎవరిని నరుకుతారు, ప్రజలనా?

- జగన్‌కు మంత్రి పయ్యావుల సూటిప్రశ్న
- సినిమా డైలాగులంటూ నిస్సిగ్గుగా సమర్థింపు హేయం
- ఉన్మాదులను వెనకేసుకొస్తున్న తీరు దారుణం
- రౌడీలను ఏకం చేసి జనాన్ని భయపెట్టే కుట్ర

అమరావతి (చైతన్యరథం): ఓటమి నుంచి వైసీపీ నేతలు ఇంకా పాఠం నేర్చుకోలేదని, ఎందుకు ఓడిపోయామనే పరిశీలన కూడా చేసుకోలేదని రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ధ్వజమెత్తారు. వైఎస్ జగన్ పల్నాడు పర్యటనలో తలెత్తిన పరిణామాలపై మంత్రి పయ్యావుల అమరావతిలో గురువారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రౌడీలను ఏకంచేసి ప్రజల్ని భయపెట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని పయ్యావుల విమర్శించారు. రాష్ట్రంలో రౌడీలందరినీ తన వెనక నడవమని జగన్ చెబుతున్నారని.. జగన్ ఎప్పుడూ భయపెట్టి రాజకీయం చెయ్యాలనే అనుకుంటారని పయ్యావుల దుయ్యబట్టారు. అధికారంలో ఉన్నప్పుడు పోలీసు వ్యవస్థను ఉపయోగించి అరాచకం చేశారు. ప్రతిపక్ష నేతలను హౌస్ అరెస్ట్‌లు చేశారు. అధికారం పోయాక రౌడీలను ఏకం చేస్తున్నారు. గంజాయి, బ్లేడ్ బాచ్‌లను జగన్ ప్రోత్సహిస్తున్నారు. రాజారెడ్డి రాజ్యాంగం అని ఫ్లెక్సీలు కట్టి, రప్పా..రప్పా నరుకుతాం అంటున్నారని కేశవ్ తూర్పారబట్టారు. అందుకే గతంలో జరిగిన అరాచకాలను ప్రజలు రప్పా రప్పా నరికారు. ప్రభుత్వంపై కాదు.. ప్రజలపైనే వైసీపీ తిరుగుబాటు. రప్పా రప్పా అని ఎవరిని నరుకుతారు.. ప్రజలనా? రప్పా.. రప్పా నరుకుతారట! చెక్కేస్తాం.. తొక్కుకుంటూ పోతాం.. అంతు చూస్తాం.. అంటోన్న ఉన్మాదులని నిస్సిగ్గుగా సమర్థించుకుంటున్న జగన్ రెడ్డి, వీటి గురించి ఏమి చెప్తావ్? ఇవి కూడా సినిమా డైలాగులు అంటావా? లేదా మేము ఇలాగే మాట్లాడుకుంటాం తప్పేముంది



అంటావా అంటూ వైఎస్ జగన్‌ను కేశవ్ సూటిగా ప్రశ్నించారు.

ఏడాది కిందట చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ఇప్పుడు పరామర్శనా? పరామర్శ పర్యటనలో ఇద్దరు చనిపోతే వారి కుటుంబాలను పరామర్శించలేదే. సొంత బాబాయి కుటుంబాన్ని జగన్ ఎందుకు పరామర్శించలేదని పయ్యావుల ప్రశ్నించారు.

జగన్ కోసం వైసీపీ నేతలు, వాళ్లు తయారు చేసిన రౌడీలు పెట్టిన కటౌట్లు ప్రజల్ని భయపెట్టేలా ఉన్నాయన్నారు. నక్సలైట్లను చూసి కలబడి నిలబడిన నాయకుడు చంద్రబాబయితే, రౌడీలను సమీకరించి, కొత్త రౌడీలను తయారు చేసి రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజల్ని భయపెట్టాలనుకునే వ్యక్తి జగన్ అని పయ్యావుల ధ్వజమెత్తారు. ఏడాది క్రితం చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ఇప్పుడు పరామర్శనా? పరామర్శ పర్యటనలో ఇద్దరు చనిపోతే వారి కుటుంబాలను పరామర్శించలేదే అని పయ్యావుల నిలదీశారు. సొంత బాబాయి కుటుంబాన్ని జగన్ ఎందుకు పరామర్శించలేదని కూడా పయ్యావుల చురకలంటించారు.

మా వైసీపీ కార్యకర్త, టీడీపీ వాళ్ళని పొట్టేళ్ళ తల నరికినట్టు రప్పా రప్పా నరుకుతారు, మంచిదేగా.. అనే రీతిన జగన్ ప్రవర్తిస్తున్నారని, ఉన్మాదులని ఖండించాల్సింది పోయి, ప్రోత్సహిస్తున్న ఇలాంటి వాళ్ళని ఏమనాలి. ఏమి చేయాలి. ఇతని మానసిక స్థితి సరిగ్గా ఉన్నట్టా, లేనట్టా అని పయ్యావుల ప్రశ్నించారు.

---

## కంచర్ల రామయ్య మృతికి సీఎం చంద్రబాబు సంతాపం



అమరావతి (చైతన్య రథం): ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తండ్రి కంచర్ల రామయ్య మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంతాపం వ్యక్తం చేశారు. అనారోగ్యంతో హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రామయ్య మృతి చెందడం బాధాకరమ న్నారు. పాత్రికేయులుగా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. పీఈసీని స్థాపించి ఆ ప్రాంత విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్యను రామయ్య చేరువ చేశారని కొనియాడారు. కంచర్ల శ్రీకాంత్ కుటుంబా నికి సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## రాజధాని అమరావతిలో వరల్డ్ బ్యాంక్, ఏడీబీ ప్రతినిధుల పర్యటన

**- వివిధ నిర్మాణ పనుల పరిశీలన**



అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతి పనులు పున:ప్రారంభమై ముమ్మరంగా జరుగుతున్న సమయంలో ప్రపంచబ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ (ఏడీబీ) ప్రతినిధి బృందాలు గురువారం అమరావతిలో పర్యటించాయి. ఈ బృందాలను సీఆర్డీఏ అదనపు కమిషనర్ జి. సూర్యసాయి ప్రవీణ్ చంద్ రాజధానిలోని వివిధ ప్రాంతాలకు తీసుకెళ్లి పనులు జరుగుతున్న తీరును చూపించారు. ప్రపంచబ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు ప్రతినిధుల్లో సీనియర్ ఎన్విరాన్‌మెంటల్ స్పెషలిస్ట్ జోసెఫ్, పర్యావరణ సంరక్షణ కార్యకలాపాల సలహాదారు దమని జిత్ సింగ్ మిన్హాస్ ఉన్నారు.

అమరావతి ప్రాంతంలో నిర్మాణ పనులు జరుగుతున్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల నివాస సముదాయాలు, శాఖమూరు రిజర్వాయర్, ఎల్పీఎస్ జోన్ 2ఎ ప్రాజెక్టు సైట్, కార్మికుల క్యాంపులను ప్రపంచబ్యాంక్, ఏడీబీ బృంద సభ్యులు, సీఆర్డీఏ, అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏడీసీఎల్) అధికారులు, సిబ్బంది పరిశీలించారు. ఆయా సైట్లలో పనిచేస్తున్న కార్మికులతో ప్రపంచబ్యాంక్, ఏడీబీ బృంద సభ్యులు మాట్లాడారు.

నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్ట్ సంస్థలు క్యాంప్‌ల్లో అందుబాటులో ఉంచిన మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. రాజధాని అమరావతి నిర్మాణంలో పాలుపంచుకుంటున్న కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులతో మాట్లాడారు. నిర్మాణ ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణ, సామాజిక రక్షణ, ఏవైనా అవాంఛనీయ ఘటనలు జరిగినప్పుడు పాటించాల్సిన సురక్షిత విధానాలు, కార్మికుల భద్రత గురించి వారికి వివరించారు.

# ఉన్మాదులకు జగన్ సమర్థింపు

- పిశాచగణాలను వెనకేసుకొచ్చిన సైకో నేత
- తలలు నరుకుతాం అనే వ్యాఖ్యల్లో తప్పు లేదంటూ బరితెగింపు
- ఫ్యాక్షన్ వారసత్వానికి కొనసాగింపు
- ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదంలా జగన్ రెడ్డి తీరు



అమరావతి (చైతన్యరథం): ఉన్మాదంతో ఊగిపోయిన పిశాచగణాలను సైకో నేత నిస్సిగ్గుగా సమర్థించుకున్నారు. ప్రజలు ఎంత గట్టిగా బుద్ధి చెప్పినా తన తీరు మారదని మరోసారి స్పష్టం చేశారు. అంతు చూస్తాం.. రప్పా రప్పా నరుకుతాం' అంటూ పల్నాడులో భీతావహ వాతావరణానికి కారణమైన తమ పార్టీ కార్యకర్తల్ని మందలించాల్సింది పోయి వారిని వైసీపీ అధినేత జగన్‌రెడ్డి వెనకేసుకొచ్చారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ప్లకార్డులు ప్రదర్శించిన వారిపై చర్యలు తీసుకోవాల్సింది పోయి.. పైగా దానికో కొత్త భాష్యం చెప్పే ప్రయత్నం చేశారు. 'పుష్ప' సినిమాలో డైలాగ్ కొట్టడం కూడా తప్పేనా? అంటూ మీడియా సమావేశంలో సమర్థించుకొచ్చారు.

గంగమ్మతల్లి జాతరలో పొట్టేళ్ల తలలు నరికినట్టు నరికేస్తాం..అని పోస్టర్లో ఉన్నది 'పుష్ప' సినిమా డైలాగ్.. అది పోస్టర్లో పెట్టినా తప్పేనా.. మనం ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా.. పుష్ప సినిమాలో ఫోటోలు పెట్టినా, గడ్డం చేతితో రుద్దుకున్నా తప్పేనా.. అంటూ వైఎస్ జగన్ వ్యాఖ్యానించడం గమనార్హం. సినిమా డైలాగులు వాడితే కూడా కేసులు పెడతారా అంటూ ఉన్మాదులను సమర్థిస్తూ జగన్ మాట్లాడటం అత్యంత బాధ్యతా రాహిత్యం.

జగన్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం. ఆయన మానసిక స్థిరత్వం కోల్పోయారా..లేక ఫ్యాక్షనిస్టు వారసత్వం కొనసాగిస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జగన్ రెడ్డి అభ్యంతరకర వ్యాఖ్యలు రాష్ట్ర ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేశాయి.

రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి బహిరంగంగా హింసను, దౌర్జన్యాన్ని ప్రోత్సహించడం ప్రజాస్వామ్యానికే పెను ప్రమాదం. ఇలాంటి వ్యాఖ్యలు ఒక మాజీ ముఖ్యమంత్రి నోట రావడం చూస్తుంటే ఆయన మానసిక స్థితిపైనే తీవ్రమైన అనుమానాలు కలుగుతున్నాయి. ఇది రాజకీయ పరిపక్వత లేమిని, బాధ్యతారాహిత్యాన్ని స్పష్టంగా చాటిచెబుతోంది. ప్రజాస్వామ్యంలో విమర్శలు, ప్రతివిమర్శలు సహజం. కానీ, తనను అభిమానించే వారిని హింసకు ప్రేరేపించడం, ప్రత్యర్థులను "నరుకుతామని" చెప్పిన వారిని సమర్థించడం ఎంత వరకు సమంజసం? ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం కాదా?

ఇది ఆయన ఫ్యాక్షనిస్టు నేపథ్యం నుంచి వచ్చిన దుష్ట వారసత్వానికి నిదర్శనమా? అహంకారంతో, అధికారాన్ని కోల్పోయిన ఆవేశంలో ఆయన ఇంత దిగజారి మాట్లాడుతున్నారా? గతంలో కూడా ఇలాంటి దౌర్జన్యపూరిత ఘటనలను, విద్వేషపూరిత వాతావరణాన్ని ప్రోత్సహించిన చరిత్ర ఆయనకు ఉంది. మొన్నటికి మొన్న తమ ఆస్థాన మీడియా సాక్షి ద్వారా రాజధాని ప్రాంత మహిళలను వేశ్యలంటూ మురికి వ్యాఖ్యలతో అగౌరవపరిచి, అలా మాట్లాడిన వారిని వెనకేసుకొని వచ్చారు. ఇవాళ ఉన్మాదమూకల హింసాత్మక వ్యాఖ్యలను సమర్థిస్తూ, పరోక్షంగా తన అనుచరులను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇంతటి విద్వేషపూరిత, హింసాత్మక వ్యాఖ్యలను ఒక మాజీ ముఖ్యమంత్రి సమర్థించడం రాష్ట్ర భవిష్యత్తుకు మంచిది కాదనే విషయాన్ని సామాన్య ప్రజలు తెలుసుకోవాలి.

ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ ద్వారా ప్రజలు ఇచ్చిన తీర్పును నాయకులు శిరసావహించాలి. పరాజయం పాలయితే ఆత్మపరిశీలన చేసుకోవాలే తప్ప, ఇలాంటి రెచ్చగొట్టే, హింసను ప్రేరేపించే రాజకీయం చేయటం అత్యంత హేయం. ప్రజల మధ్య విద్వేషాలను పెంచి, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఇలాంటి చర్యలను పౌర సమాజం ముక్తకంఠంతో ఖండించాలి. ఓ వైపు ఫ్యాక్షన్ మాటలను సమర్థిస్తూ, మరోవైపు నక్సలైట్లుగా మారతారంటూ రకరకాల బెదిరింపులు, బ్లాక్‌మెయిల్ రాజకీయాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం చూస్తుంటే.. జగన్ అనే వ్యక్తి ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరమనే విషయం తేటతెల్లమవుతోంది.

తాము అధికారంలోకి వస్తే తలకాయలు నరుకుతామని బెదిరిస్తూ వైసీపీ కార్యకర్తలు ఫ్లెక్సీలు ప్రదర్శించడాన్ని జగన్ వెనకేసుకు రావడం చూస్తే, తన మనసులో మాటనే వారి ద్వారా ఆ విధంగా చెప్పించారని అనుమానించక తప్పదు.

# జగన్‌రెడ్డీ.. ఫ్రస్టేషన్ తగ్గించుకో

## - 21న యోగాంధ్రలో పాల్గొనండి



- కాస్తయినా మానసికస్థితి తగ్గుతుంది
- రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

పెందుర్తి (చైతన్యరథం): పులివెందుల ఎమ్మెల్యే జగన్‌రెడ్డి మానసిక పరిస్థితి సరిగా లేక గంజాయి బ్యాచ్, ఉన్మాదులు, బెట్టింగులకు పాల్పడే నేరగాళ్లను కలుస్తున్నాడని రెవెన్యూ, స్టాంపులు రిజిస్ట్రేషన్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యోగాంధ్రలో పాల్గొంటే జగన్ రెడ్డి ఫ్రస్టేషన్ కాస్త తగ్గుతుందని సూచించారు. ఫ్రస్టేషన్‌లో జగన్‌రెడ్డి ఏదేదో మాట్లాడుతున్నాడు. అల్లర్లు సృష్టించడం మాని యోగాసనాలు వేస్తే మానసిక పరిస్థితి కాస్తయినా తగ్గుతుంది. .చంపేస్తాం, నరికేస్తాం అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న వైసీపీ సైకో బ్యాచ్ చేష్టలను వ్యతిరేకించాల్సింది పోయి చిరునవ్వుతో స్వాగతించడం సిగ్గుచేటని మండిపడ్డారు. నెలకు ఒకరోజు జనా ల్లోకి వచ్చి నానా బీభత్సం సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకు కుట్రలు పన్ను తున్నాడని ధ్వజమెత్తారు. తెనాలికి వెళ్లి గంజాయి బ్యాచ్‌ను పరా మర్శిస్తాడు..ఏడాది క్రితం చనిపోతే ఇప్పుడు వెళ్లి పరామర్శిస్తా డు. తన వల్ల కార్యకర్తలు ఇబ్బంది పడి చనిపోతున్నా పట్టించు కోకుండా వెళ్లిపోతాడు. సరిగ్గా ఎర్రగడ్డ పిచ్చి ఆస్పత్రిలో ఉండే రోగులకు ఉన్న లక్షణాలు అన్నీ జగన్‌లో కనిపిస్తున్నాయి. 2024లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో ఆయన మానసిక స్థితి దెబ్బ తింది. యావత్ ప్రపంచం మనవైపు చూసేలా 11వ యోగా డేని సీఎం చంద్రబాబు నాయకత్వంలో వైజాగ్‌లో ఘనంగా నిర్వ హిస్తున్నాం. జగన్‌రెడ్డి ఇప్పటికైనా మించిపోయిందిలేదు.. వెంట నే యోగాంధ్రలో పాల్గొంటే ఫ్రస్టేషన్ కాస్త అయినా తగ్గి పిచ్చి చేష్టలు మానుకుంటారని హితవుపలికారు.

## చెవిరెడ్డి బహిరంగ లేఖలు నాటకమే

- ఆయన లేఖలు రాయాల్సింది జగన్‌రెడ్డికే..
- మద్యం కుంభకోణంలో సాక్షులకు ప్రలోభాలు
- తప్పు చేయకపోతే విదేశాలకు ఎందుకు?
- చంద్రగిరి ఎమ్మెల్యే పులవర్తి నాని



చంద్రగిరి (చైతన్యరథం): మద్యం కుంభకోణం కేసులో నింది తుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సిట్ అధికారులకు బహిరంగ లేఖ రాయడం నాటకమేనని చంద్రగిరి ఎమ్మెల్యే పులవర్తి నాని పేర్కొ న్నారు. మీ మీద నమ్మకంతో చేసిన తప్పుకు నేను, అధికారులు జైలు పాలయ్యాం అని అసలు లేఖ రాయాల్సింది జగన్‌రెడ్డికేనన్నా రు. జగన్, చెవిరెడ్డి ధనదాహం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా నాసి రకం మద్యంతో 30 వేల మంది మహిళల తాళిబొట్లు తెంచారు. ఇవన్నీ తెలుసుకున్న చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు ఇన్నాళ్లు ఇలాంటి వ్యక్తిని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నామా? అని సిగ్గుపడుతు న్నారు. చేసిన తప్పుల నుంచి తప్పించుకోవడానికే చెవిరెడ్డి వాయి స్ మెసేజ్‌లు పంపడం, బహిరంగ లేఖలు రాయడం మొదలుపె ట్టారు. ఈ లేఖలు, ఆడియోలు డ్రామాలో భాగమే. కేసులో ఉన్న నిందితులు అప్రూవల్‌గా మారకూడదని చెవిరెడ్డి ప్రయత్నం చేస్తు న్నాడు. సర్వీసులో ఉండి రిటైర్ అయిన తరువాత వచ్చేంత డబ్బు లు అందిస్తానని సాక్షులను చెవిరెడ్డి ప్రలోభపెడుతున్నాడు. సాక్షుల ను కొనాలని చెవిరెడ్డి ప్రయత్నిస్తున్నారు. ఎర్రచందనం స్మగ్లింగ్, ఇసుక అక్రమ రవాణాలో 'బ్రాండ్ అంబాసిడర్' చెవిరెడ్డి. తప్పు చేయకపోతే విదేశాలకు పారిపోవాలని ఎందుకు అనుకున్నారు? అని ప్రశ్నించారు. తండ్రి, కొడుకులు కలిసి తుడా చైర్మన్ పదవిని దుర్వినియోగం చేసి రూ.300 కోట్లు దోచుకున్నారు. ఇద్దరి మాట లు నమ్మే పరిస్థితిలో చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు లేరని హిత వుపలికారు. నిజాయితీ, విశ్వాసంతో ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వాన్ని చంద్రగిరి ప్రజలు ఆదరిస్తున్నారు..ప్రజల నమ్మ కాన్ని నిలబెట్టు కోవడమే కూటమి ప్రభుత్వం మొదటి కర్తవ్యమని స్పష్టం చేశారు.

## రికార్డులు సృష్టించేలా యోగాంధ్ర

- రేపు ప్రతిష్టాత్మకంగా ప్రపంచ యోగా దినోత్సవం
- అన్ని ఏర్పాట్లు పూర్తి..నేడు రిహార్సల్స్
- చరిత్రలో నిలిచేలా 5 లక్షల మందితో కార్యక్రమం
- రాష్ట్రవ్యాప్తంగా 2 కోట్ల మందితో యోగాసనాలు
- 9వ తరగతి పాఠ్యాంశాల్లో యోగా అభ్యసనం
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి




పెందుర్తి (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మ కంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి విశాఖ బీచ్ రోడ్డులో ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. 11వ అంతర్జాతీయ యోగాంధ్ర -2025 దినోత్సవం పురస్కరించుకుని గురువారం పెందుర్తి నియోజకవర్గంలోని జనసేన కార్యాలయంలో కూటమి నాయకుల సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. యోగా ఆవశ్యకతను, యోగా దినోత్సవ ఏర్పాట్లను వివరించారు. యోగా డేను ఒక్క రోజుకే పరిమితం చేయకుండా ప్రతిఒక్కరి జీవితంలో అంతర్భాగం అయ్యేలా చేసుకునేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో పలు కార్యక్రమాలు చేపట్టిందన్నారు. సీఎం సూచనల మేరకు జూన్ 21 తర్వాత కూడా యోగా కార్యక్రమాన్ని కొనసాగిస్తామన్నారు. జూన్ 21న ఉదయం 7 గంటల నుంచి 8 గంటల వరకు విశాఖలోని ఆర్కే బీచ్ పొడవునా దాదాపు 5 లక్షల మందితో యోగాతో రికార్డు నెలకొల్పుతామన్నారు. అదే సమయంలో రాష్ట్రంలోని ప్రతి గ్రామం, పట్టణం, నగరాల్లో 2 కోట్ల మంది యోగా సాధన చేసే లా ఏర్పాట్లు చేశామన్నారు. యోగాలో పాల్గొనే వారికి యోగా మ్యాట్, టీ షర్ట్ అందిస్తామని తెలిపారు. ఉదయం 6 గంటలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, సీఎం చంద్రబాబు ప్రసంగిస్తారని తెలిపారు. తెల్లవారుజామున 5.30 గం.లకే యోగా చేసే వారు వేదిక వద్దకు చేరుకోవాలన్నారు. యోగా వేదిక వద్ద కంపార్ట్ మెంట్లను కేటాయించామని, ఎవరికి ఏ కంపార్ట్‌మెంట్ కేటా యించారో తెలుసుకుని ఆ నెంబర్ వాళ్లు వెళ్లే బస్సుపైన రాయ డం జరుగుతుందన్నారు. ఈ క్రమంలో 30-40 కంపార్ట్‌మెం ట్లను చూడాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. ఇప్పటికే బస్సుల్లో వచ్చే వారికి తిరిగి సురక్షితంగా గమ్యస్థానాలకు వెళ్లేవరకు అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేశామన్నారు. శుక్రవారం యోగా డేకు సంబంధించిన రిహార్సల్ కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రపంచా నికి యోగాను పరిచయం చేసి భారతదేశాన్ని విశ్వగురువుగా అం దించిన నాయకులు ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆయన చొరవతో దాదాపు 175 దేశాలకు యోగా చేరువైందన్నారు. జూన్ 21 తర్వాత 9వ తరగతి చదువుతున్న పిల్లలకు పాఠ్యాంశాల్లో యోగాను అంతర్భాగం చేయాలని ఆలోచన చేస్తున్నామని వివరిం చారు. ప్రతిఒక్కరూ యోగాలో పాలుపంచుకునేలా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

## నాలుగురోజుల పాటు ప్రజావేదిక రద్దు




మంగళగిరి (చైతన్యరథం): ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం విశాఖలో యోగాంధ్ర జరుగుతున్న నేపథ్యంలో ఈ నెల 20న సోమవారం నుంచి 23వ తేదీ వరకు నాలుగురోజుల పాటు మంగళగిరి ఎన్టీఆర్ భవన్‌లో జరగాల్సిన "ప్రజా వేదిక" కార్యక్రమం రద్దు అయింది. శుక్రవారం నుంచి సోమవారం వరకు ఎటువంటి గ్రీవెన్స్ ఉండదు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ప్రజలు గమనించాలని కార్యాలయ కార్యదర్శి పరుచూరి అశోక్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

## కుప్పం ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం

- బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- బాధితురాలికి అండగా ఉంటాం
- అంగన్వాడీ సమితి అధ్యక్షురాలు సునీత



అమరావతి (చైతన్యరథం): చిత్తూరు జిల్లా కుప్పంలో చోటు చేసుకున్న అమానుష ఘటనను తెలుగునాడు అంగన్వాడీ సాధికార సమితి అధ్యక్షురాలు ఆచంట సునీత ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. అధికారాన్ని కోల్పోయినా వైసీపీ నేతల అరాచకాలు ఇంకా ఆగడం లేదు. ప్రజాస్వామ్యాన్ని కించపరిచే విధంగా, సామాజిక శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా వైసీపీకి మూకలు ఆచరిస్తున్న హింసాత్మక చర్యలు సహించరావన్నారు. రాగిమానుమిట్ట గ్రామానికి చెందిన అంగన్వాడీ కార్యకర్త నజియా బేగంపై వైసీపీ మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు అక్తర్, అతని తమ్ము డు అంజాద్ కలిసి కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. ఇది కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు.. ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా అభివర్ణించారు. బాధితురాలు 15 ఏళ్లుగా అంగన్వాడీ సేవలందిస్తోంది. ఆమె కుటుంబం టీడీపీకి మద్దతు ఇస్తుందని వేధింపులకు గురిచేసి చివరికి ప్రాణాపాయం తలపెట్టారు. ఇలాం టి అరాచకాలను సహించేది లేదు. సాధారణ అంగన్వాడీ కార్యక ర్తపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేశారు. బాధితురాలికి తెలుగునాడు అంగన్వా డీ, డ్వాక్రా సాధికార సమితి అండగా ఉంటుందని తెలిపారు.

# అభివృద్ధికి చిరునామాగా రాష్ట్రం

- ఏడాదిలో ఎన్నో విజయాలు
- రానున్న నాలుగేళ్లలో మరింత అభివృద్ధి
- ప్రధాని మోదీ మార్గదర్శకత్వం, సీఎం చంద్రబాబు నేతృత్వంలో అగ్రగామిగా రాష్ట్రం
- డిప్యూటీ సీఎం పవన్ ఏడాది ప్రగతి నివేదిక

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధికి చిరునామాగా మార్చి.. దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. గత ఐదేళ్లలో జరగని అభివృద్ధిని.. ఏడాది కాలంలోనే చేసి చూపిస్తూ, ప్రజలతో పాటు, పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని నింపడానికి కృషి చేశామన్నారు. రానున్న నాలుగేళ్లలో ఇంతకు రెట్టింపు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. డిప్యూటీ సీఎంగా, వివిధశాఖలకు మంత్రిగా బాధ్యతలు స్వీకరించి ఏడాది గడిచిన సందర్భంగా సుపరిపాలనకు ఏడాది పేరుతో 20 పేజీలతో కూడిన 2024-2025 సమగ్ర అభివృద్ధి నివేదికను పవన్ కల్యాణ్ ప్రకటించారు.

ఏడాది క్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీయే కూటమి విజయానికి అండగా నిలిచి, రాష్ట్రాన్ని బానిస సంకెళ్ల నుంచి విముక్తి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. 2019 నుంచి 2024 వరకు రాష్ట్రం నియంతృత్వ పాలకుల పాలనలో నలిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అభివృద్ధికి దూరమై శాంతిభద్రతలు క్షీణించి, యువత భవిష్యత్తుపై నీలి మేఘాలు కమ్ముకొని, మహిళలకు రక్షణ కరువై.. రాజధాని నిర్మాణం



ఆగిపోయిన సమయంలో ప్రజలు కూటమికి అధికారం కట్టబెట్టారన్నారు. రాష్ట్రాన్ని రక్షించేందుకు, ప్రజాస్వామ్య పాలన పునరుద్ధరించేందుకు ప్రధాని మోదీ, నాలుగున్నర దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన నాయకుడు నారా చంద్రబాబు సారథ్యంలో పోటీ చేశామని, అందరి సమష్టి సహకారంతో ఎన్డీయే కూటమి 164 అసెంబ్లీ సీట్లు గెలిచి 94శాతం స్ట్రైక్ రేట్‌తో చారిత్రాత్మక విజయం సాధించిందని గుర్తు చేశారు.

ఇంతటి గెలుపును అందించిన ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు. రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని వివరించారు. గత ఐదేళ్లలో జరగని అభివృద్ధిని.. ఏడాది కాలంలోనే చేసి చూపిస్తూ, ప్రజలతో పాటు, పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని నింపడానికి కృషి చేశామన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని, సుపరిపాలనను చూసి నేడు కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారాలు అందిస్తుండటంతో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు వెళ్లోందని తెలిపారు. స్వర్ణాంధ్ర 2047 సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు. రాజకీయాల్లో, ప్రభుత్వంలో పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని పరితపించే వ్యక్తిగా.. ఏడాది కాలంలో తన శాఖల ద్వారా చేసిన అభివృద్ధిని, సాధించిన విజయాలను ప్రజల ముందు ఉంచుతున్నట్లు తెలిపారు.

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ, పర్యావరణ, అటవీ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల సమగ్ర నివేదికను ప్రజలందరూ నిశితంగా పరిశీలించి ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గుర్తించాలని కోరారు. రాబోయే నాలుగేళ్లలో ఇంతకు రెట్టింపు అభివృద్ధి చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధికి చిరునామాగా మారుస్తామని, దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర అభివృద్ధికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు చేరవేసేందుకు కృషి చేస్తున్న ఉన్నతాధికారులు, ఉద్యోగులను అభినందించారు.

రానున్న రోజుల్లో మరింత బాధ్యతగా, భవిష్యత్‌ని దృష్టిలో ఉంచుకుని ప్రధాని మోదీ మార్గదర్శకత్వంలో, సీఎం చంద్రబాబు నేతృత్వంలో సంక్షేమాభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుంది. పిఠాపురం నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయలతో చాలా అభివృద్ధి పనులు పూర్తి చేశాం. రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

# సాఫీగా ముగియనున్న వైద్య సిబ్బంది బదిలీల ప్రక్రియ

- స్పష్టమైన దిశానిర్దేశం, పర్యవేక్షణతో సత్ఫలితాలు
- హర్షం వెలిబుచ్చిన మంత్రి సత్య కుమార్

అమరావతి (చైతన్యరథం): ప్రభుత్వ ఆదేశాల మేరకు వైద్యారోగ్య శాఖా పరిధిలో చేపట్టిన రెగ్యులర్ సిబ్బంది సాధారణ బదిలీల ప్రక్రియ సాఫీగా ముగియనుంది. రాష్ట్ర ప్రభుత్వం, మంత్రిత్వ శాఖ జారీ చేసిన స్పష్టమైన విధివిధానాలు, వైద్యారోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు వివిధ స్థాయిల్లో చేపట్టిన పర్యవేక్షణ ఫలితంగా వేలాదిమంది బదిలీలు జరిగాయి. ఈ బదిలీల ప్రక్రియ సజావుగా జరగడంపై మంత్రి సత్యకుమార్ హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబునాయుడు ఆమోదం తో గత నెల 31న మొదలైన బదిలీల ప్రక్రియ గురువారం సాయంత్రానికి పూర్తి కావాల్సి ఉండగా కొంత జాప్యం అనివార్యమైంది. ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్ అడ్మినిస్ట్రేషన్ అసోసియేషన్ (హంస) గుర్తింపు విషయంపై హైకోర్టు జారీచేసిన ఆదేశాలతో వివిధ స్థాయిల్లో ఆ సంఘ ప్రతినిధులకు బదీలల నుంచి మినహాయింపు నిచ్చే విషయాన్ని పరిశీలించాల్సి రావటంతో ఈ ప్రక్రియ ఆలస్యమయింది. బదిలీల ప్రక్రియను




గురువారం రాత్రి ఏ సమయానికైనా పూర్తి చేసేందుకు వివిధ స్థాయిల్లోని అధికారులు ప్రయత్నిస్తున్నారు.

***బదిలీల విస్తృతి***

ఒకే చోట 5 ఏళ్ళకు పైగా విధులు నిర్వహించినవారిని తప్పనిసరిగా బదిలీ చేయడంతో పాటు, రెండేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్నవారికి బదిలీ కోరుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఈ మేరకు వివిధ విభాగాల్లో పలు స్థాయిల్లో 4,333 మంది సిబ్బందిని తప్పనిసరిగా బదిలీ చేయాల్సి వచ్చింది. వీటితో పాటు రెండేళ్ళ సర్వీసు పూర్తి చేసుకున్న 3,594 మంది సిబ్బంది బదిలీలు కోరుకున్నారు. బదిలీ ప్రక్రియ ప్రారంభం కాక ముందు వివిధ స్థాయిలు, కేటగిరీల్లో మంత్రిత్వశాఖ 7,512 ఖాళీలను ప్రకటించింది. వివిధ స్థాయిల్లో జరిగిన బదిలీల గురించి మంత్రిత్వశాఖ సమాచారం సేకరిస్తోంది. వీటితో పాటు వైద్య శాఖ పరిధిలో పనిచేసే 9000 పైగా ఉన్న ఏఎన్ఎం గ్రేడ్ - 3ల బదిలీలను గ్రామ సచివాలయ వార్డు డిపార్ట్‌మెంట్ చేపట్టాల్సిఉంది.

***బదిలీ ప్రక్రియ విశిష్టత***

కింది స్థాయిలో పాలనా సహాయక సిబ్బందిపై తరచుగా వస్తున్న ఆరోపణల నేపథ్యంలో మంత్రిత్వశాఖ ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది. మొదటిసారిగా ఒకే చోట మూడు సంవత్సరాలకు పైగా పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, అకౌంట్ ఆఫీసర్లు, ఆఫీసు సూపరింటెండెంట్లు వంటి వారిని బదిలీ చేయాలని మంత్రిత్వ శాఖ ఆదేశించింది. భార్యాభర్తలు ఒకే చోట పనిచేస్తూ వారిలో ఒకరైనా అదేచోట ఐదేళ్ళ లోపే విధుల్లో ఉంటే వారిద్దరూ అక్కడే కొనసాగే వెసులుబాటును మంత్రిత్వశాఖ కల్పించింది.

***పారదర్శకత కోసం మంత్రి ఆదేశాలు***

గతంలో జరిగిన బదిలీలపై పలు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో వాటిని అరికట్టేందుకు మంత్రి సత్యకుమార్.. ప్రస్తుత బదిలీల్లో ఎటువంటి అవకతవకలు, అక్రమాలు లేకుండా చేసే దిశగా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. జిల్లాల స్థాయిలో ఏమైనా అవకతవకలు జరిగితే వాటికి మంత్రిత్వశాఖలోని విభాగాధిపతులు భాద్యత వహించాల్సి ఉంటుందని, ఎవరినీ ఉపేక్షించబోమని ఒకటికి రెండుసార్లు స్పష్టం చేశారు. వివిధ స్థాయిల్లో ప్రకటించే ఖాళీల వివరాలు, సీనియారిటీ లిస్టులపై అభ్యంతరాలు వస్తే వాటిపై వెంటనే తగు వివరణ ఇవ్వాలని మంత్రి ఆదేశించారు.

***అదనపు సమాచారం కోరిన మంత్రి***

సాధారణ బదిలీల ప్రక్రియ ముగియటంతో దీనికి సంబంధించిన అదనపు సమాచారాన్ని మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు. మూడు సంవత్సరాల సర్వీసు పూర్తిచేసుకున్న ఎంతమంది పాలనా సిబ్బంది బదిలీ అయ్యారు, ఐదు సంవత్సరాలకు మించి ఇంకా ఒకే చోట ఎంతమంది కొనసాగుతున్నారు, అందుకు కారణాలు, సిబ్బంది సంఘాల ప్రతినిధులు ఎంతమంది ప్రస్తుతం ఉన్నచోటే కొనసాగుతున్నారో వెంటనే తెలియచేయాలని మంత్రి ఆదేశించారు.

# వృద్ధుడని చూడకుండా కొట్టారు..

- ఆస్తుల గొడవ కోర్టులో ఉండగా కిడ్నాప్
- స్టేషన్‌కు వెళితే పోలీసులూ దాడిచేశారు
- ప్రజావినతుల్లో బాధితుడి ఫిర్యాదు
- అర్జీలు స్వీకరించిన పరుచూరి అశోక్‌బాబు

మంగళగిరి (చైతన్యరథం): ఆస్తుల గొడవ కోర్టులో ఉండగా దేవేంద్ర, మరో వ్యక్తి తనను బలవంతంగా కారులో తీసుకెళ్లి వృద్ధు డని కూడా చూడకుండా తీవ్రంగా కొట్టారని నెల్లూరు జిల్లా అల్లూ రు బీసీ కాలనికి చెందిన పరిశినేటి వెంకటేశ్వర్లు గోడు వెళ్ల బోసుకున్నాడు. ఈ మేరకు టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువా రం ప్రజావినతుల కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఘటనకు సంబంధించిన ఫొటోలు, వీడియోలతో స్టేషన్‌కు వెళితే.. పోలీసు లు కూడా నిందితులకు అనుకూలంగా తనపై దాడి చేశారని వివ రించారు. తన ఆస్తుల విషయంలో పోలీసుల జోక్యం లేకుండా కోర్టులో తేల్చుకునేలా సాయం చేయాలని, తనపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, ఏలూరు అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ పెద్ది బోయిన



శివప్రసాద్ అర్జీలు స్వీకరించారు.

మంగళగిరి 11వ వార్డు రత్నాల చెరువులో తాము కొనుగో లు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్లాట్‌ను 22 ఏలో పెట్టారని.. దయ చేసి తమ స్థలాన్ని 22ఏ నుంచి తొలగించి సమస్యను పరిష్కరిం చాలని కుదరవల్లి వీర వెంకటప్రసాద్ అర్జీ ఇచ్చారు.

తమ పొలాన్ని సర్వే చేసి హద్దులు చూపాలని చలానా కట్టి 18 నెలలు దాటినా సర్వే చేయలేదని శ్రీ సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలానికి చెందిన కె.పీరాంబి ఫిర్యాదు చేశాడు. తమ భూమిని సర్వే చేసి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

కూలి పనులు చేసుకుంటూ ఎప్పటినుండో తాము ఉం టున్న స్థలంలో ఇల్లు కట్టుకోవడానికి లోన్ కోసం ప్రయత్నిం చగా సెక్రటరీ వచ్చి తమను రూ.30 వేలు లంచం అడిగాడని తూర్పుగోదావరి జిల్లా ఖండవల్లి గ్రామానికి చెందిన మహాలక్ష్మి ఫిర్యాదు చేసింది. డబ్బు ఇచ్చుకోలేమని చెప్పడంతో ఇల్లు ఎలా కడతారో చూస్తానని కులం పేరుతో దూషించాడని ఆవేదన వ్యక్తం చేసింది. ఇల్లు కడితే కూలుస్తానని సెక్రటరీ బెదిరించి వెళ్లాడని, ఆయనపై చర్యలు తీసుకుని ఇల్లు కట్టుకునేందుకు పర్మిషన్ ఇప్పించాలని అభ్యర్థించారు.

తమ గ్రామంలో పేదలకు ఇళ్లస్థలాలు కేటాయించకుం డా పక్క మండలానికి చెందిన ఇళ్లున్న వారికే గత ప్రభుత్వంలో ఇళ్ల స్థలాలు కేటాయించారని తిరుపతి జిల్లా బిఎన్ కండ్రిగ మండ లం తలారివెట్టు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ జరిపి తమ పంచాయతీలోని నిరుపేదలకు ఇళ్లస్థలాలు కేటా యించాలని విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికల మేనిఫెస్టోపై చర్చకు రావాలి

**● జగన్‌కు సవాల్ చేసిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు**



కూటమి విజయోత్సవాలు అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటన వలన వాయిదా పడిందని వివరించారు. ఈ విజయోత్సవాలు ఈ నెల 23న నిర్వహించాలని

విశాఖపట్నం (చైతన్యరథం): ఎన్నికల మేనిఫెస్టోపై దమ్ము, ధైర్యం ఉంటే చర్చకు రావాలని మాజీ ముఖ్యమంత్రి జగన్‌కు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సవాల్ విసిరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇప్పటికే 80% పైగా తాము అమలు చేశామని, 80 శాతం హామీలను నెరవేర్చలేదని నిరూపిస్తే రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటానని అన్నారు. జగన్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేసినా... కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. అయితే, వైసీపీ నాయకులు తప్పుడు పనులు చేస్తున్నారు కాబట్టే రెడ్ బుక్ అంటే భయపడుతున్నారని గంటా శ్రీనివాసరావు కామెంట్స్ చేశారు. జగన్ వ్యవహార శైలి, భాష ఇంకా ఏ మాత్రం మారలేదని, గంగమ్మ జాతర లాంటి డైలాగ్స్ కొడితే.. జగన్ పార్టీ 11 స్థానాలు నుంచి సింగిల్ డిజిట్‌కి పడిపోతుందని అన్నారు. వైసీపీ మునిగిపోయిన పడవ అని ఎద్దేవా చేశారు. ఈ క్రమంలోనే ఋషికొండ భవనాలపై త్వరంలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. యోగ లాంటి మంచి కార్యక్రమాల్లో జగన్ పాల్గొనడని, అనుకుంటున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంపై ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. విశాఖలో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అందరూ విజయవంతం చేయాలని, ఇది కచ్చితంగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అవుతుందని భావిస్తున్నామన్నారు. యోగా నిత్య జీవితంలో భాగం కావాలని సూచించారు. నిత్యం యోగా చేస్తే చాలా వరకు ఆరోగ్య సమస్యలకు దూరంగా ఉండవచ్చని, చరిత్రాత్మక ఘట్టానికి విశాఖ వేదిక అవుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర కేబినెట్, అధికార యంత్రాంగం విశాఖలో ఉండి యోగ దినోత్సవం ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. యోగ దినోత్సవ వేడుకలలో లక్షలాదిమంది మంది భాగస్వామ్యం అవుతున్నారని, సచివాలయాన్ని యూనిట్ గా తీసుకొని రవాణా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. యోగ దినోత్సవ వేడుకలు సజావుగా జరగడానికి అందరూ సహకరించాలని కోరారు.

# యోగా దినోత్సవాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి : ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం (చైతన్యరథం): యోగ ప్రతి ఒక్కరి దైనందన జీవితంలో భాగం కావాలని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. విశాఖపట్నంలో ఈనెల 21న ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న యోగా దినోత్సవంలో ఏర్పాటులను ఆయన గురువారం పరిశీలించారు. శ్రీకాకుళం జిల్లాకు కేటాయించిన బ్లాక్ లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. యోగా దినోత్సవ రోజున చేపట్టబోయే యోగాసనాలపై శిక్షణ తీసుకుంటున్న మహిళలను పలకరించి పలు సూచనలు చేశారు. యోగాతో శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుందని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, జెసి ఫార్మన్ అహ్మద్, పరిశ్రమల శాఖ అధికారి, సుడా చైర్మన్ రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



పార్వతీపురం (చైతన్యరథం): పార్వతిపురం ప్రభుత్వాసుపత్రిని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర గురువారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్డుల్లో తిరిగి రోగులను కలిసి వారి సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి ఆవరణలో పారిశుద్ధ్యం పరిశీలించారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్యం మందుల గురించి రోగులను వివరాలు అడిగారు. ఈ సందర్భంగా పలువురు రోగులు, వైద్యులు అందుబాటులో ఉండడం లేదని ఫిర్యాదు చేయడంతో తీవ్రంగా స్పందించిన ఎమ్మెల్యే వైద్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం వహిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోనని హెచ్చరించారు.

# ఆరోగ్యాంధ్రే సీఎం చంద్రబాబు లక్ష్యం : మంత్రి సవిత



ఎచ్చెర్ల/శ్రీకాకుళం : యోగాంధ్రతో ఆరోగ్యాంధ్రాను ఆవిష్కరించడమే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత స్పష్టం చేశారు. ఈ నెల 21న విశాఖలో నిర్వహించనున్న యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజక వర్గ కేంద్రంలో గురువారం నిర్వహించిన యోగాంధ్ర సన్నాహాక సమావేశంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఎమ్మెల్యేలు రామాంజనేయులు, జోగేశ్వరరావు, స్థానిక ఎమ్మెల్యే ఈశ్వరరావుతో కలిసి మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, యోగాతోనే ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యమవుతుందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు 75 ఏళ్ల వయస్సులోనూ రాష్ట్రాభివృద్ధికి రేయింబవళ్ళు పనిచేయడానికి కారణం యోగానేనని తెలిపారు. ఆరోగ్యాంధ్రాతోనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతున్న ఉద్దేశంతో యోగాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. కేవలం ఓ కార్యక్రమంగా కాకుండా విశాఖ నడిబొడ్డున గిన్నీస్ రికార్డు సాధించేలా యోగాంధ్రను నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమానికి పీఎం నరేంద్రమోడీ హాజరుకానుండడంతో యావత్తు ప్రపంచం ఏపీ వైపు చూస్తోందన్నారు. ప్రతి రోజూ యోగా చేయడం అలవాటుగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ, యోగా వల్ల మానసిక దృఢత్వం కలుగుతుందన్నారు. విశాఖలో చేపట్టే యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఎమ్మెల్యేలు రామాంజనేయులు, జోగేశ్వరరావు మాట్లాడుతూ, శనివారం ఉదయం 5 గంటలకు ఎచ్చెర్లకు కేటాయించిన కంపార్ట్ మెంట్ ల్లో ఉత్సాహవంతులైన నియోజక వర్గ వాసులు చేరుకోవాలని, అవసరమైన బస్సులు శుక్రవారం రాత్రి 8 గంటలకు చేరుకుంటాయన్నారు. అవసరమైన అన్నీ సదుపాయాలు ఏర్పాటు చేశామన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఈశ్వరరావు మాట్లాడుతూ, ఎచ్చెర్ల నియోజకవర్గం నుంచి విశాఖ యోగాంధ్ర కార్యక్రమానికి 7,500 మంది హాజరవుతున్నట్లు వెల్లడించారు. ఈ సన్నాహాక సమావేశంలో టీడీపీ జోనల్ ఇన్చార్జి శ్రీనివాసరెడ్డి, పార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి విశ్వక్ సేన్, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్వతీపురంలో రచ్చబండ కార్యక్రమం చేపట్టిన తోయక జగదీశ్వరి



పార్వతీపురం (చైతన్యరథం): పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం నియోజకవర్గం, జియ్యమ్మవలస మండలం, తురకనాయుడువలస గ్రామపంచాయతీ ఎస్సీ వీధిలో గురువారం యూత్ కమిటీ కుర్రవాళ్ళు శ్రమదానంతో నిర్మించిన రచ్చబండ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వవిప్ కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి హాజరయ్యి రిబ్బన్ కట్ చేశారు. అంతకుముందు గ్రామ పంచాయితీ ప్రజలు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. అనంతరం తెలుగుదేశంపార్టీ జెండాను ఎగురవేసి, డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి పథకం వర్తింపజేసిన సందర్భంగా పిల్లలు, తల్లిదండ్రులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు ఎమ్మెల్యే పాలభిషేకం చేశారు. అనంతరం కుదమ పంచాయతీలో, తురకనాయుడువలస పంచాయతీలో రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ, ఎంపీపీ బొంగు సురేష్, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు పల్ల రాంబాబు, ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ అడ్వైసర్ కమిటీ మెంబర్ నందివాడ కృష్ణబాబు, వొట్టిగెడ్డ ప్రాజెక్టు ఛైర్మన్ యం సత్యం నాయుడు, వైస్ ఛైర్మన్ ముంజేటి ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జి జోగి భుజింగరావు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కర్రి రాజేంద్ర, టీడీపి సీనియర్ నాయకులు పూడి సీతారాం, దాసరి రామరావు, తురకనాయుడు వలస గ్రామ సర్పంచ్ మరడ శ్రీనివాసరావు, సర్పంచ్ పోతల నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి శాసనసభ్యత్వాన్ని రద్దుచేయాలి

**●వైసీపీని తక్షణమే నిషేధించాలి... ఆ పార్టీతో ప్రజలు భయపడుతున్నారు**

**●టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ**



అమరావతి(చైతన్యరథం): వీధి రౌడీలు, గంజాయి స్మగ్లర్లను ప్రోత్సహిస్తూ పరామర్శల పేరుతో రాజకీయాలు చేస్తున్న జగన్‌రెడ్డి శాసన సభ్యత్వాన్ని రద్దు చేయాలని.. వైసీపీ పార్టీని నిషేధించాలని టీడీపీ అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ ఒక ప్రకటనలో కేంద్ర ఎన్ని కల సంఘాన్ని కోరారు. జగన్ 2.0 అధికారంలోకి వస్తే గంగమ్మ తల్లి జాతరలో వేట తలలు నరికినట్లు రఫారఫా నరుకుతామం టూ ఆయన పర్యటనలో ప్లకార్డులు ప్రదర్శించడంతో ప్రజలు భయపడుతున్నారు. మళ్లీ అధికారంలోకి వస్తే బతికే పరిస్థితి ఉండదని ఆందోళన చెబుతున్నారు. అందుకే ఆ పార్టీని నిషేధించా లని కోరారు. పోలీసులకు సినిమా చూపిస్తామని మాట్లాడటం జగన్ సైకో తనానికి నిదర్శనమన్నారు. ప్రభుత్య ఆంక్షలు లెక్క చేయ కుండా వైసీపీ నేతలు వ్యవహరించడంతో ఇద్దరు ఆ పార్టీ కార్యకర్త లు ప్రాణాలు కోల్పోయారు..వారి చావుకు ఎవరు బాధ్యత వహిస్తారు? అని ప్రశ్నించారు. ఆంక్షలు పాటించని జగన్‌ను ఎందుకు శిక్షించకూడదు? అసలు వైసీపీకి మెంబర్‌షిప్ అనేది ఇంతవరకు లేదు..ఆ పార్టీకి రాష్ట్ర కార్యవర్గమే లేదు.. జగన్ తనకు తాను వైసీపీకి శాశ్వత అధ్యక్షుడిగా నియమించుకున్నాడు..కేంద్ర ఎన్నిక ల సంఘం చీవాట్లు పెట్టిన తర్వాత శాశ్వత అధ్యక్షుడిగా ఎన్నుకోలే దని అబద్ధం చెప్పాడు.. మళ్లీ ఎన్నికలు నిర్వహించలేదు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఈవీఎంలను నేలకేసి కొడితే తప్పేమీ కాదని చెప్ప డం సీఈసీ నిబంధనలకు విరుద్ధం..ఇలా అప్రజాస్వామ్య చర్యలకు పాల్పడిన జగన్ శాసన సభ్యత్వాన్ని ఎందుకు రద్దు చేయకూడ దు? ఒక రాజకీయ పార్టీగా రాజ్యాంగం ప్రకారం వ్యవహరించని వైసీపీని, దాని గుర్తింపును ఎందుకు రద్దు చేయకూడదని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించారు.

**'నీతిలేని వాణిజ్యం. కృషిలేని సంపద. శీలంలేని విద్య. త్యాగం లేని ఆరాధన. మానవతలేని శాస్త్రజ్ఞానం. నియమనిష్టలులేని రాజకీయం. ఇవే సామాజిక పాపాలు.'**

**- మహాత్మాగాంధీ**

# విశాఖలో యోగాంధ్ర వాకథాన్... పాల్గొన్న మంత్రులు

విశాఖపట్నం (చైతన్యరథం): 'యోగాంధ్ర కార్యక్రమంపై విశాఖపట్నం బీచ్ రోడ్డులో వాకథాన్ నిర్వహించారు. ఏయూ కన్వెన్షన్ హాల్ నుంచి విశ్వప్రియ ఫంక్షన్ హాల్ వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రులు డీబీవీ స్వామి, సత్యకుమార్, బీసీ జనార్ధన్రెడ్డి, సవిత, యోగా దినోత్సవ నోడల్ అధికారి కృష్ణబాబు, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం విశ్వప్రియ ఫంక్షన్ హాల్ వద్ద ప్రజలతో కలిసి మంత్రులు, అధికారులు యోగాసనాలు వేశారు.







# వైసీపీ దాడుల్ని ఉపేక్షించేది లేదు : గూడూరి ఎరిక్షన్‌బాబు

యర్రగొండపాలెం (చైతన్యరథం): వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్మాదుల్లా దాడులకు తెగబడుతూ రాష్ట్రంలో అలజడులు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని అలాంటి వారిని ఉపేక్షించేది లేదని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గూడూరి ఎరిక్షన్‌బాబు వ్యాఖ్యానించారు. గురువారం దోర్నాల మండలం చిన్నగుడిపాడు గ్రామంలో వైసీపీ నేతలు టీడీపీ శ్రేణులపై చేసిన దాడిలో గాయపడిన టీడీపీ నాయకులు పెద్ద ఆంజనేయులు, చిన్న ఆంజనేయులును నరసరావుపేటలోని అరవిందబాబుకు చెందిన ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. టీడీపీ శ్రేణులపై వైసీపీ నేతల దాడులను ఎరిక్షన్‌బాబు ఖండించారు... ఎన్నికల్లో ఘోరంగా ఓటమి పాలైనా వైసీపీ నాయకులకు ఏమాత్రం సిగ్గులేకుండా ఇంకా ప్రజల్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని, బరితెగించి దాడులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని ఎరిక్షన్‌బాబు హెచ్చరించారు.



# శవ రాజకీయాలు చేయడమే జగన్ పని : కన్నా లక్ష్మీనారాయణ



సత్తెనపల్లి (చైతన్యరథం): మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి శవ రాజకీయాలు చేయడమే పనిగా పెట్టుకున్నారని టీడీపీ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటనకు వస్తుండగా జరిగిన ర్యాలీలో ఇద్దరి ప్రాణాలను బలిగొన్నారని విమర్శించారు. జగన్ అరాచక ర్యాలీతో సింగయ్య, జయవర్ధన్రెడ్డి ప్రాణాలు కోల్పోయారన్నారు. సత్తెనపల్లిలో నిర్వహించిన మీడియా సమావేశంలో కన్నా మాట్లాడారు. "ప్రజాస్వామ్యం గురించి జగన్ మాట్లాడుతుంటే ఆశ్చర్యంగా ఉంది. వైకాపా అధికారంలో ఉన్న సమయంలో మేం నిరసన ర్యాలీకి యత్నిస్తే గృహనిర్బంధాలు చేశారు. ఆ రాక్షస పాలనలో చంద్రబాబు, పవన్ పర్యటనలను అడ్డుకున్నారు. జగన్ పల్నాడు పర్యటనకు మూడు వాహనాలు, వందమందితో వెళ్లాలని పోలీసులు అనుమతులు ఇచ్చారు. చెప్పినదానికంటే ఎక్కువమందితో వెళ్లి అరాచకం సృష్టించారు. వైకాపా ప్రభుత్వం అధికారంలో ఉండగా ఏ నాయకుడినైనా బయటకు రానిచ్చారా? నిబంధనలను ఉల్లంఘించడమే కాకుండా పోలీసులను కూడా నెట్టేశారు. ఎప్పుడో చనిపోయిన వ్యక్తిని పరామర్శించేందుకు వెళ్లిన జగన్.. బుధవారం జరిగిన అరాచక ర్యాలీలో చనిపోయిన వారిని ఎందుకు పరామర్శించలేదు? ఆ ఇద్దరి మృతికి ఆయనే బాధ్యత వహించాలి. జగన్ బెదిరింపులకు భయపడేవారు ఎవరూ లేరు" అని కన్నా అన్నారు.

# ఆర్కే బీచ్ వరకు సాగిన యోగాంధ్ర ట్రయల్ రన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యానందరావు

అనకాపల్లి (చైతన్యరథం): ఈనెల 21వ తేదీన జరగనున్న యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించి మధురవాడలో ఏర్పాటు చేసిన పార్కింగ్ ప్రాంతాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎస్పీ తుహిన్ సిన్హాలతో కలిసి గురువారం పరిశీలించారు. అక్కడి సిబ్బందికి తగిన సూచనలు అందించారు. అనంతరం మధురవాడ నుంచి యోగాంధ్రా కార్యక్రమం జరగనున్న ఆర్కే బీచ్ వరకు జరిగిన ట్రయల్ రన్‌లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి పాల్గొన్నారు.ప్రధాని మోదీ హాజరుకానున్న ఈ కార్యక్రమం దిగ్విజయవంతమై ప్రపంచం దృష్టిని ఆకర్షించనుందని, అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ఈ సందర్భంగా కొత్తపేట ఎమ్మెల్యే, నర్సీపట్నం నియోజకవర్గ యోగాంధ్ర కార్యక్రమం ఇన్చార్జ్ బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు.



## కూటమి ప్రభుత్వానికి ముందు...
# తరువాత అనే రీతిలో అభివృద్ధి

- రాజమహేంద్రవరం 9వ డివిజన్‌లో కోటి 31 లక్షలతో సీసీ రోడ్లు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు



రాజమహేంద్రవరం (చైతన్యరథం) : కూటమి ప్రభుత్వానికి ముందు... తరువాత అనే రీతిలో నగరంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) పేర్కొన్నారు. స్థానిక 9వ డివిజన్‌లోని ఎస్‌బీఐ కాలనీ పార్కు వద్ద రూ.61 లక్షలు, జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న హోమ్ కంఫర్ట్స్ వద్ద సుమారు రూ.70 లక్షలతో సీసీ రోడ్లు నిర్మాణానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ 9వ డివిజన్‌లో ప్రస్తుతం రూ. కోటి 31 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభిస్తుండగా... ఈ ఏడాది కాలంలో ఇదే డివిజన్‌లో సుమారు రూ.7 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్టు వివరించారు. గత వైకాపా మాదిరిగా అభివృద్ధిని ఏదో నాలుగైదు ప్రాంతాలకే పరిమితం చేయకుండా నగరంలోని ప్రతి ప్రాంతంలో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ప్రతి డివిజన్‌లో ప్రతి మెయిన్ రోడ్డుకు ఆనుకున్ని ఉన్న ఇంటర్నల్ రోడ్ల నిర్మాణాలు కూడా జరుగుతున్నాయన్నారు. వాటితో పాటు ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. గత వైసీపీ పాలకులు ఇదే 9 డివిజన్‌లో కల్వర్టుల నిర్మాణం చేపట్టకుండా ఏడాది కాలం వదిలేసిందని, దాని ఫలితంగా స్థానిక ప్రజలు నానా అగచాట్లు పడ్డారని వివరించారు. వైకాపా ఐదేళ్ల నిర్లక్ష్యం వదిలేసిన నగరంలోని ప్రతి ప్రాంతాన్ని కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందన్నారు. తమది ప్రజల సంక్షేమం కోరుకునే ప్రభుత్వమన్నారు. ఎక్కడ ఏ పని అవసరమో తెలుసుకుని ప్రజల ఆలోచనలకు తగ్గట్టు పనులు చేస్తున్నామన్నారు. ఏడాది కాలం నుంచి నగరంలో రూ.250 కోట్లతో అభివృద్ధి పనులు చేసుకుంటూ వెళుతున్నామన్నారు. పనుల్లో కానీ... ఆ పనుల్లో నాణ్యత విషయంలో కానీ ఎక్కడా లోపం లేకుండా పనులు జరుగుతున్నాయని, భవిష్యత్తులో ఇదే పంథా కొనసాగుతూ ఉంటుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు కోసూరి చండీప్రియ, మరుకుర్తి శివకుమార్, మునినిబాబురావు, సీహెచ్ రామారావు, విశ్వనాధరాజు, సజ్జా సుబ్బారావు, కంటిపూడి రాజేంద్రప్రసాద్, మహబూబ్ ఖాన్, సలాది ఆనంద్, తీడా ఆదిబాబు, కాంట్రాక్టర్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ఏర్పాట్లపై.. అధికారులతో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సమీక్ష



జగ్గంపేట (చైతన్యరథం): ఈ నెల 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి జగ్గంపేట నియోజకవర్గంలో నాలుగు మండలాల్లో గల సచివాలయానికి 9 వెన్యూలు ఏర్పాటు చేసి అన్ని గ్రామాలలో దాదాపు 750 వెన్యూలు ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. ఈ కార్యక్రమానికి కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపిచ్చారు. జగ్గంపేట ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి, గోకవరం మండలాలకు సంబంధించిన ఎండిఓలు, ఎమ్మార్వోలు, ఎంఈఓలు, ఎంఎస్‌ఓలు, ఏపీవోలు, వెలుగు ఏపీ ఎంలు అన్ని విభాగాల అధికారులతో కలిసి రివ్యూ మీటింగ్ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ... ప్రజల అందరికీ ఆరోగ్యం కోసం యోగా అని.. ప్రతిరోజూ అందరూ చేయాలని పిలుపిచ్చారు. మతాలు, కులాలు, ప్రాంతాలకు అతీతంగా యోగ దినోత్సవంలో అందరూ పాల్గొనాలని అన్నారు. పార్టీలను పక్కన పెట్టి.. అందరూ పాల్గొనాలని.. శవ రాజకీయాలు చేయవద్దని.. ప్రతిపక్షాలను కోరుతూ యోగా అందరూ చేయాలని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సూచించారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడప భరత్ కుమార్, కాకినాడ జిల్లా టీడీపీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు కన్నబాబు, కిర్లంపూడి మండల టీడీపీ అధ్యక్షులు చదరం చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర జనాభాలో 25 శాతమైనా నిత్యం యోగా చేయాలన్నదే యోగాంధ్ర ప్రధాన లక్ష్యం : ప్రత్తిపాటి

**●చంద్రబాబు యువకుడిలా ఉత్సాహంగా పనిచేయడానికి కారణం యోగానే**

**●యోగా దినచర్యలో భాగమైతే ఒత్తిడి, ఆందోళన లేకుండా ప్రశాంతంగా జీవించవచ్చు**



విశాఖపట్నం / చిలకలూరిపేట (చైతన్యరథం): 21న విశాఖపట్నం ఆర్‌కే బీచ్ వద్ద కనీవినీ ఎరుగని విధంగా జరిగే యోగాంధ్ర వేడుకలు గిన్నిస్ రికార్డులకు ఎక్కడం ఖాయమని, రాష్ట్ర జనాభాలో 25 శాతమైనా నిత్యం యోగా చేసేలా చూడాలన్నదే యోగాంధ్ర నిర్వహణ ప్రధానోద్దేశమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. వైజాగ్ ఆర్‌కే బీచ్‌లో జరుగుతున్న యోగాంధ్ర నిర్వహణ ఏర్పాట్లు, ప్రధాన వేదిక నిర్మాణ పనుల్ని గురువారం ప్రత్తిపాటి పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ నిర్దేశకత్వం... ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో జరుగుతున్న యోగాంధ్ర కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందని ప్రత్తిపాటి తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయన్న ఆయన... అధికారులతో కలిసి ఆర్‌కే బీచ్ నుంచి భీమిలి బీచ్ వరకు జరుగుతున్న పనుల్ని క్షుణ్ణంగా పరిశీలించినట్టు చెప్పారు. ప్రధాని మోదీ హాజరవుతున్నందున అధికారయంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసిందని, యోగాంధ్ర వేడుకల్లో పాల్గొనడానికి రిజిస్ట్రేషన్ చేయించుకున్న ప్రతి ఒక్కరికీ క్యూఆర్ కోడ్ కేటాయించిందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రతి ఒక్కరూ అధికారుల సూచనలు పాటించాలన్నారు.

**మనసును... బుద్ధిని.. శరీరాన్ని నియంత్రించే అద్భుత సాదనం యోగా**

నిత్యం యోగా చేస్తే ఒత్తిడి, ఆందోళన లేని ప్రశాంతమైన జీవితం గడపవచ్చని ప్రత్తిపాటి చెప్పారు. 75 ఏళ్ల వయసులో చంద్రబాబు యువకుడిలా ఉత్సాహంగా పనిచేయడానికి కారణం యోగానే అని ప్రత్తిపాటి చెప్పారు. మనసును, బుద్ధిని, శరీరాన్ని నియంత్రించే అద్భుత పురాతన ప్రక్రియ యోగా అని, భారతీయ సంప్రదాయంలో యోగా ఒక భాగమని ప్రత్తిపాటి తెలిపారు. ఉరుకుల, పరుగుల జీవితంలో తాము ఏం కోల్పోతున్నామో చాలామందికి తెలియడం లేదని, యోగా... ధాన్యం వంటి వాటిద్వారా వెలకట్టలేని ఆరోగ్యాన్ని పొందవచ్చన్న నిజాన్ని ప్రతిఒక్కరూ గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. రోజూ యోగా చేసేవారు ఒక్కరోజు చేయకపోయినా ఏదో కోల్పోయినట్టుగా భావిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట విజయ్ భాస్కర్, డాక్టర్ సుధీర్ తదితరులు ఉన్నారు.

# తీరు మార్చుకోకపోతే ప్రజలే జగన్, వైసీపీని తరిమికొడతారు: చీఫ్ విప్ జీవీ



**●కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టే కుట్రలు ఇకనైనా మానుకోవాలి**

**●యోగాంధ్ర వేడుకలకు భీమిలి నుంచి 60-70 వేలమంది సమీకరణ**

వినుకొండ (చైతన్యరథం): జగన్‌రెడ్డి, వైసీపీ తీరుమారకపోతే ప్రజలే వారిని తరిమికొట్టే రోజులు త్వరలోనే వస్తాయని హెచ్చరించారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టి అధికారం దక్కించుకోవాలనే చూసే కుట్రలను ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. రప్పా రప్పా నరుకుళ్లు, తప్పుడు కేసులు, దౌర్జన్యాలు, దుర్మార్గాలు చేసినందునే 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితమయ్యారనే విషయాన్ని గమనించాలని స్పష్టం చేశారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈ నెల 21న విశాఖలో నిర్వహించ నున్న యోగాంధ్ర కార్యక్రమం ఏర్పాట్లపై భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సమీక్షా సమావేశం నిర్వహించారు. యోగా వేడుకలకు జనాన్ని సమీకరించేందుకు కూటమి నాయకులతో చర్చించారు. అనంతరం మాట్లాడి న చీఫ్‌విప్ జీవీ ఎన్డీయే ప్రభుత్వంలో ప్రజాస్వామ్యం, చట్టాల్ని గౌరవిస్తున్నామని, జగన్‌లా ఇళ్లకు తాళాలు వేసి ఎవర్నీ నిర్బంధించడం లేదన్నారు. వారి హయంలో రాజా రెడ్డి రాజ్యాంగం నడిచింది కాబట్టే పల్నాడు జిల్లా ఆత్మకూరులో దళితులను గ్రామం నుంచి బయటకు తరిమే యడమే గాక, పరామర్శించడానికి వెళ్లకుండా చంద్రబాబును అడ్డుకున్నారని మండిపడ్డారు. ఎప్పుడూ లేనిది కమ్మ సామాజికవర్గంపై కపటప్రేమ చూపిస్తున్న జగన్ అధికారంలో ఉన్నప్పుడు రెండోసారి మంత్రివర్గ విస్తరణలో కమ్మవర్గానికి ఒక్కమంత్రి పదవి ఎందుకివ్వలేదో చెప్పాలన్నారు. కమ్మ సామాజికవర్గానికి చెందిన ఏబీ వెంకటేశ్వరరావు, నిమ్మగడ్డ రమేష్‌కుమార్ లాంటి ఎంతోమందిని వేధింపులకు గురిచేశారని గుర్తుచేశారు. బెట్టింగ్ పెట్టి వారందరిని నట్టేట ముంచేసి ఆత్మహత్య చేసుకున్న నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య కుంటే అలాంటి వ్యక్తికి విగ్రహం పెట్టించి శవరాజకీయాలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇదే జగన్ వైసీపీ పాలనలో ఆత్మహత్య చేసుకున్న రైతులు, హత్యకు గురైన దళిత కుటుంబాల్ని పట్టించుకున్నారా అని నిలదీశారు. వైసీపీ సోషల్ మీడియా ద్వారా అసత్య, తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు తప్ప గతంలో ఓడిపోయాం.. పద్ధతి మార్చుకుందామనే ఆలోచన లేకపోవడం దురదృష్టకరమన్నారు. జగన్‌రెడ్డి శవరాజకీయాలు, కులాలు, మతాలు మధ్య చిచ్చుపెట్టే కుయుక్తుల్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఇదే కొనసాగిత వచ్చే ఎన్నికల్లో సింగిల్ డిజిట్ కూడా దక్కదని చురకలు వేశారు. వారికంటే 25 లక్షలమందికి అదనంగా తల్లికివందనం ఇస్తుంటే అభినందించడం పోయి బురద జల్లడం కూడా జగన్‌కే చెల్లిందన్నారు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నాయకత్వంలో భీమిలి నియోజకవర్గం నుంచి సుమారు 70 వేలమంది యోగాంధ్రలో పాల్గొనబోతున్నారని తెలిపారు.

# 24 గంటలు ప్రజల సేవలోనే గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): 24 గంటలపాటు ప్రజా సేవలోనే నిమగ్నమయ్యామని, ఎక్కడ ఏ చిన్న సమస్య వచ్చినా తాము ముందుంటామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గురువారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని సీసీ రోడ్లు, సీసీ రోడ్లు, పైపు లైన్ల నిర్మాణానికి రూ.76 లక్షలతో మేయర్ కోవెలమూడి రవీంద్రతో కలిసి శంకుస్థాపనలు చేశారు. తొలుత ఆయా ప్రాంతాలకు వెళ్లిన నసీర్‌కు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జాకీర్ హుస్సేన్ నగర్‌లో రూ.40 లక్షలతో సీసీ డ్రెయిన్లు, శ్రీనగర్ లో సీసీ రోడ్లకు రూ.27 లక్షలతో, వినోభా నగర్ లో పైపు లైన్ల నిర్మాణానికి రూ.9 లక్షలతో శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని ప్రాంతాల్లో పర్యటిస్తుంటే ప్రజల నుంచి దగ్గరకు వచ్చి.. తమ పిల్లలందరికీ తల్లికి వందనం డబ్బులు పడ్డాయని, సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలని చెబుతున్నారని అన్నారు. తమ బిడ్డల చదువులకు ఇక ఢోకా లేదని సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.

# యోగాంధ్ర వరల్డ్ రికార్డుకు సిద్ధం.. ఆర్కే బీచ్ వద్ద భారీ ఏర్పాట్లు

**●విశాఖలో పర్యటించిన మాజీమంత్రి దేవినేని ఉమా**




విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖపట్నంలో నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌తో పాటు 175 దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. బీచ్ రోడ్డు వద్ద జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ క్రమంలో మీడియాతో మాట్లాడుతూ... అంతర్జాతీయ యోగా దినోత్సవం సదంర్భంగా నిర్వహించే కార్యక్రమంలో ప్రపంచ రికార్డు స్థాయిలో జరుగుతుందని, విశాఖ నుంచి భీమిలి వరకూ 29.8కి.మీ. పొడవున కార్యక్రమం నిర్వహిస్తామని, ఒక్క బీచ్ రోడ్డులోనే 3.26 లక్షల మంది పాల్గొంటారని చెప్పారు. ఇంకా జిల్లాలో వివిధ ప్రాంతాల్లో పాల్గొనే వారితో కలిపితే మొత్తం ఐదు లక్షల మంది అవుతారన్నారు. వైజాగ్ సముద్రం ఒడ్డున ప్రపంచ స్థాయిలోనే నిలిచిపోయేలాగా సీఎం చంద్రబాబు ప్రణాళిక చేస్తున్నారని తెలిపారు. యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయండని ఆయన పిలుపునిచ్చారు.

# గ్రీవెన్స్ డే నిర్వహించిన ఎమ్మెల్యే గళ్లా మాధవి

**● ప్రజల నుంచి అర్జీలు స్వీకరణ**



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ప్రజలు, అధికారుల నుండి ఎమ్మెల్యే గళ్ళా మాధవి గురువారం అర్జీలు స్వీకరించారు. పలు సమస్యలపై సంబంధిత అధికారులకు చరవాణి నుండి ఆదేశించి, సమస్యను వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నామని, ప్రతిరోజు ప్రజల మధ్య అందుబాటులో ప్రజలకు, పార్టీ శ్రేణులకు కార్యాలయంలో అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. ఎన్డీయే కూటమి పాలనలో ప్రజలందరూ ఆనందంగా ఉండాలన్నదే మా ఆకాంక్ష, అని ఇప్పటికే తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నదని, అలాగే గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలే మా లక్ష్యమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. అయితే గత ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసి, అభివృద్ధి కార్యక్రమాలకు పాతర వేసిందన్నారు. శానిటేషన్, వీధి దీపాలు, కుక్కల బెడద సమస్యలు పరిష్కరించమని ప్రజల పెద్దఎత్తున అర్జీలు ఇస్తున్నారు. వాటిన్నిటి పరిశీలించి, నగరపాలక సంస్థ కమిషనర్ మరియు మున్సిపల్ అధికారుల సహకారంతో సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

# దొంగల ముఠాకు జగన్ ముఠాకు తేడా ఏం లేదు

**● వైసీపీపై మండిపడ్డ డేగల ప్రభాకర్**

గుంటూరు (చైతన్యరథం): బెంగుళూరు నుంచి పార్ట్ టైం పొలిటిషన్ వస్తాడు, ఇక్కడ శవ రాజకీయాలు, కుట్రలు, కుతంత్రాలు, మళ్ళీ బెంగళూరు జంప్... జగన్ రెడ్డికి బీహార్ నుంచి వచ్చి అల్లర్లు చేసే ముఠాకి తేడా లేదు... సేం టూ సేం అని ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డేగల ప్రభాకర్ ఆరోపించారు. గురువారం అర్బన్ టీడీపీ కార్యాలయంలో చైర్మన్ ప్రభాకర్ విలేకరులతో మాట్లాడారు. కళ్లు మూసుకుని పాలు తాగే పిల్లి తనను ఎవరూ చూడడం లేదనుకున్నట్లుగా జగన్‌రెడ్డి కూడా అదేవిధమైన భ్రమల్లో మునిగి తేలుతున్నారని అన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని జగన్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాజారెడ్డి రాజ్యాంగం అమల్లోకి వస్తుంది.. అడ్డచ్చిన వారిని రప్పా రప్పా నరుక్కుంటూ పోతాం.. అంటూ ప్లకార్డులతో ర్యాలీలు చేపట్టడం జగన్ రెడ్డి యొక్క క్రిమినల్ ఐడియాలజీకి నిదర్శనం కాదా? అని ప్రశ్నించారు.వైసీపీ కుట్ర రాజకీయాలను ప్రజలు ఛీ కొడుతున్నా జగన్ అండ్ కో లో ఎటువంటి మార్పు రావడం లేదన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం జగన్ రెడ్డి, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నరన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గం రెంటపాళ్లలో సభ నిర్వహించడానికి అక్కడ ఇరుకు రోడ్ల నేపథ్యంలో పోలీసులు అనుమతి ఇవ్వకున్నా నిబంధనలు ఉల్లంఘించి అక్కడ సభ నిర్వహించి ఇద్దరు ప్రాణాలు పోవడానికి జగన్‌రెడ్డి కారకుడయ్యాడన్నారు. బెట్టింగ్ కట్టి ప్రాణాలు తీసుకున్న వ్యక్తి విగ్రహావిష్కరణ చేయడం ప్రపంచంలో ఎక్కడైనా ఉందా అని నిలదీశారు.

జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం

## రైతులు పండించిన పొగాకు పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

●రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడును కోరిన గూడూరి ఎరిక్షన్‌బాబు



యర్రగొండపాలెం (చైతన్యరథం): నియోజకవర్గంలో రైతులు పండించిన పొగాకు పంటను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు కోరారు. గురువారం పర్చూరులో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నల్ల బర్లీ పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించేందుకు వచ్చిన మంత్రి అచ్చెన్నాయుడును ఎరిక్షన్‌బాబు మార్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పోగాకు రైతుల పోగాకును ప్రభుత్వం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడుకి ఎరిక్షన్‌బాబు వినతిపత్రం అందజేశారు. రైతుల వద్ద ఉన్న ప్రతి పొగాకు బేలుకు గిట్టుబాటు ధర ఇచ్చి ప్రభుత్వం కొనడం జరుగుతుందని రైతులు ధైర్యంగా ఉండాలని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర-2025 ఆకృతిలో విద్యార్థులు




తెనాలి (చైతన్యరథం): ప్రపంచ వ్యాప్తంగా ఈనెల 21న నిర్వహించనున్న యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని దాదాపు నెల రోజుల నుంచి పట్టణ ప్రజల బాగస్వామ్యంతో క్రమం తప్పకుండా యోగాసనాలలో శిక్షణ, ప్రదర్శనలు నిర్వహించుకుంటున్నట్లు మున్సిపల్ ఛైర్పర్సన్ తాడిబోయిన రాధిక పేర్కొన్నారు. ఆమె గురువారం గుంటూరు జిల్లా తెనాలి మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించిన 'యోగాంధ్ర-2025' ఆకృతి ప్రదర్శనను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. యోగా ప్రాముఖ్యతను గుర్తించిన దేశాల ప్రజలు చిన్న వయసు నుంచే యోగాసనాలు వేయడంలో శిక్షణ తీసుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా పురపాలక శాఖ అధికారులు 'టీఎన్ఎల్ యోగాంధ్ర 2025' అని మున్సిపల్ కార్యాలయం ముందు రోడ్డుపై రాయించిన అక్షరాలు, అంకెలలో నగర దీపికలు, పురపాలక పాఠశాలల విద్యార్థులు ఆ అక్షరాలపై ఒదిగిపోయారు. సిబ్బంది, ఉపాధ్యాయులు, 500 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యోగాంధ్ర-2025 ఆకృతిలో విద్యార్థులు



నెల్లూరు (చైతన్యరథం) : కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం వర్తించడం శుభసూచికమని, 67 లక్షల మందికి ఒక్కరోజులోనే రూ.10 వేల కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం సరికొత్త రికార్డు సృష్టించిందని టీడీపీ బీసీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు వ్యాఖ్యానించారు. గురువారం 47 డివిజన్, కామాటి వీధిలో ఒకే ఇంట్లో ముగ్గురికి తల్లికి వందనం నగదు జమ కావడంపై సంతోషం వ్యక్తం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ధర్మవరం సుబ్బారావు మాట్లాడుతూ... తల్లికి వందనం పథకం ద్వారా రాష్ట్రంలో ఎంతమంది విద్యార్థులుంటే అంత మందికి, ఒకే కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం అమలు చేస్తున్నామని అన్నారు. వైసీపీ హయాంలో ఒక్కరికే ఇచ్చి మిగిలిన వారికి అన్యాయం చేశారని మండిపడ్డారు. తల్లికి వందనం పథకమే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం పుస్తకాలు, యూనిఫాం, సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి మహనీయుని గుర్తుకుతెచ్చే లేబుల్‌తో మన్నికైన స్కూల్ బ్యాగ్, సన్న బియ్యంతో వండిన రుచికరమైన పౌష్టికాహారం అందించడం అభినందనీయమన్నారు. మంత్రి నారా లోకేష్ విద్యావ్యవస్థలో అనేక మార్పులు తీసుకొచ్చారని, పేదరికం కారణంగా కోచింగ్ తీసుకోలేని గ్రామీణ నిరుపేద విద్యార్థులు జేఈఈ, నీట్ పరీక్షల్లో వెనుకపడిపోతున్నారు. అందుకే గ్రామీణ ప్రతిభను వెలుగులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో విద్యార్థులకు జేఈఈ, నీట్ కోచింగ్‌ను ఉచితంగా అందించే కార్యక్రమానికి మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందన్నారు. నెల్లూరులో మంత్రి నారాయణ తన సొంత నిధులతో ఉచితంగా వీఆర్ పాఠశాలను దత్తతు తీసుకుని పాఠశాలను పెద్దఎత్తున అభివృద్ధి చేయడమే కాకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో 47వ డివిజన్ టీడీపీ నాయకులు ధర్మవరం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి బహిరంగ లేఖలు నాటకమే

● చంద్రగిరి ప్రజల ఆగ్రహాన్ని కప్పిపుచ్చే ప్రయత్నమే లేఖలు : పులివర్తినాని



చంద్రగిరి (చైతన్యరథం): "చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సిట్ అధికారులకు బహిరంగ లేఖ రాసిన తీరు విడ్డూరంగా ఉంది. అసలు లేఖ రాయాల్సింది జగన్ మోహన్‌రెడ్డికే. మీ మీద నమ్మకంతో చేసిన తప్పుకు నేను, అధికారులు జైలుపాలయ్యాం" అని జగన్‌కు లేఖ రాయాలని చంద్రగిరి నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే పులివర్తినాని వ్యాఖ్యానించారు. జగన్, చెవిరెడ్డిల ధనదాహం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా నాసిరకం మద్యంతో 30 వేల మంది మహిళల తాలిబొట్లు తెంచారు. ఇవన్నీ తెలుసుకున్న చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు ఇన్నాళ్లు ఇలాంటి వ్యక్తిని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నామా..? అని సిగ్గుపడుతున్నారు. ప్రజాసేవ పేరుతో అధికార దుర్వినియోగం చేసి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసిన పాలనకు ప్రజలు ఇటీవల జరిగిన ఎన్నికల ద్వారా స్వస్తి పలికారు. చేసిన తప్పుల నుంచి తప్పించుకోవడానికే చెవిరెడ్డి వాయిస్ మెసేజ్‌లు పంపడం, బహిరంగ లేఖలు రాయడం మొదలుపెట్టారు. ఈ లేఖలూ, ఆడియోలూ డ్రామాలో భాగమే. కేసులో ఉన్న నిందితులు అప్రూవ్‌లుగా మారకూడదని చెవిరెడ్డి ప్రయత్నం చేస్తున్నాడు. సర్వీసులో ఉండి రిటైర్ అయిన తరువాత వచ్చేంత డబ్బులు అందిస్తానని సాక్షులను చెవిరెడ్డి ప్రలోభపెడుతున్నాడు. పుష్పా సినిమాలో పోలీసులను కొనుగోలు చేసినట్లే, సాక్షులను కొనాలని చెవిరెడ్డి ప్రయత్నిస్తున్నారు. 2014, 2019లో దొంగ ఓట్లతో గెలిచిన చెవిరెడ్డి, 2024లో మద్యం, డబ్బుతో ఓటు కొనే ప్రయత్నం చేశారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి వచ్చిన అక్రమ ఆదేశాలను నిస్సిగ్గుగా అమలు చేసిన చరిత్ర చెవిరెడ్డిది. ఎర్రచందనం స్మగ్లింగ్, ఇసుక అక్రమ రవాణాలో 'బ్రాండ్ అంబాసిడర్' చెవిరెడ్డి. తప్పు చేయకపోతే విదేశాలకు పారిపోవాలని ఎందుకు అనుకున్నారు? తండ్రి కొడుకులు కలిసి తుడా ఛైర్మన్ పదవిని దుర్వినియోగం చేసి రూ. 300 కోట్లు దోచుకున్నారు. తండ్రి, కొడుకుల మాటలు నమ్మేపరిస్థితిలో చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు లేరు. నిజాయితీ, విశ్వాసంతో ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వాన్ని చంద్రగిరి ప్రజలు ఆదరిస్తున్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే కూటమి ప్రభుత్వం యొక్క మొదటి కర్తవ్యం." అని అన్నారు.

## లా అండ్ ఆర్డర్ ఉల్లంఘిస్తామంటే తాట తీస్తారు జాగ్రత్త

● హెచ్చరించిన మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



సర్వేపల్లి (చైతన్యరథం): లా అండ్ ఆర్డర్ ఉల్లంఘిస్తామంటే పోలీసులు తాట తీస్తారని, వైసీపీ నాయకులు, కార్యకర్తలు అతి ప్రవర్తన తగ్గించుకోవాలని మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం నెల్లూరులోని దుత్తలూరులో ఆయన మీడియాతో మాట్లాడుతూ... వైసీపీ కార్యకర్త నాగమల్లేశ్వరరావు ఆత్మహత్యకు కారకుడు జగన్ రెడ్డేనని, వైనాట్ 175 అంటూ బెట్టింగ్‌ను ప్రోత్సహించడంతో కోట్లలో బెట్టింగులు పెట్టి సర్వం కోల్పోయారని అన్నారు. బెట్టింగ్ భూతానికి గురై ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి విగ్రహాన్ని ఆవిష్కరించడం వింతగా ఉందని అన్నారు. వైసీపీ నాయకుడు నాగమల్లేశ్వరరావు ఆత్మహత్య చేసుకున్న సమయంలో వైసీపీ నాయకుడు జగన్ ఆపద్ధర్మ సీఎంగా ఉన్నాడని... కాబట్టి ఆయనపై కేసు నమోదు చేసి జైలుకు తరలించాలన్నారు. సత్తెనపల్లి పర్యటనలో పిల్ల సైకోలు విచ్చలవిడిగా ప్రవర్తించి ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. శాంతిభద్రతలు అదుపులో ఉండటం జగన్ రెడ్డికి ఇష్టం లేదని, అన్నమయ్య డ్యాం తెగిపోయినప్పుడు సీఎంగా ప్రజల మధ్యలోకి రాని వ్యక్తి ఇప్పుడు పరామర్శల పేరుతో హడావిడి చేయడం రాజకీయ లబ్ధి కోసమేనన్నారు. కేబినెట్‌లో కమ్మ కులస్తులకు అవకాశం ఇవ్వని జగన్‌కు ఆ సామాజిక వర్గం పేరెత్తే అర్హతే లేదని, ఏపీ చరిత్రలోనే ఆయన ఒక బ్లాక్ మార్క్ రాజకీయ నాయకుడు అని సోమిరెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. రఫారఫా నరుకుతాం అని ప్లకార్డులు ప్రదర్శించి ఏం సందేశమిస్తున్నారు? జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అప్పట్లో ఎలా ఎన్నికయ్యాడో అర్థం కావడం లేదు. వైసీపీ ఐదేళ్ల పాలనలో బీహారే మేలు అనేలా ఏపీని భ్రష్టు పట్టించారు..ఇంకా ఆ భ్రమల్లోనే జగన్ రెడ్డి ఉన్నాడని, రాష్ట్రమంతా పులివెందుల ఫ్యాక్షనిజం విస్తరించాలని కోరుకుంటున్నాడని అది ఎప్పటికి సాధ్యం కాదని సోమిరెడ్డి వెల్లడించారు.

## ప్రజల భాగస్వామ్యంతో పార్కులు అభివృద్ధి చేస్తాం : కోటంరెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): ప్రజల భాగస్వామ్యంతో పార్కులు అభివృద్ధి చేస్తామని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డిశ్రీధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. రూ. 150 కోట్ల విలువచేసే స్థలాలను భావితరాలకు, ప్రజలకు చెందే విధంగా కాపాడతామని అన్నారు. గురువారం ఉదయం నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 21, 22 మరియు 23 డివిజన్‌లలో పార్కులకు స్థానిక ప్రజలతో కలసి పరిశీలించి వాటి అభివృద్ధికి శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ... పార్కులను అభివృద్ధి మాత్రమే చేస్తామని, వాటి నిర్వహణ బాధ్యత స్థానిక ప్రజలదేనని, ఎన్నికలు లేనివేళ రాజకీయపార్టీలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం అభివృద్ధే అజెండాగా ముందుకు సాగుదామని అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆశీస్సులతో ఎప్పుడూ జరగని అభివృద్ధి ప్రజల సహకారంతో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : బిటెక్ రవి



పులివెందుల (చైతన్యరథం): ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి (బిటెక్ రవి) వ్యాఖ్యానించారు. గురువారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అప్పటికప్పుడు అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. వైసీపీ ఐదేళ్ల పరిపాలనలో ప్రజలు అనేక అవస్థలు పడ్డారని దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగిందని, ఎక్కడికక్కడ వైసీపీ నాయకులు ప్రజల్ని దోచుకున్నారని, ప్రశ్నిస్తే దాడులు, అక్రమ కేసులతో అరాచకం సృష్టించారని అన్నారు. కూటమి పాలన రాకతో ప్రజలకు స్వేచ్ఛ లభించినట్లు అయిందని ప్రజలు వారి సమస్యలను తెలిపేందుకు స్వచ్ఛందంగా ముందుకు రావడం సంతోషంగా ఉందని, వైసీపీ పాలనలో ప్రజలకు స్వేచ్ఛ లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనంత రైతుకు సహకారమందిస్తే ఎలాంటి పంటలైనా పండించగలరు

●ఇందుకు ఉదాహరణ బార్హి రకం ఖర్జూరం సాగు.. ఎమ్మెల్యే పరిటాల సునీత

●రామగిరి మండలం చెర్లోపల్లిలో బార్హి రకం ఖర్జూరం పంట పరిశీలన

●సౌదీ అరేబియా వారితో ఎంఓయూ చేసుకొని సాగు చేయడంపై ప్రసంశలు

●ప్రభుత్వం 33శాతం సబ్సిడీ కల్పిస్తుందన్న ఎమ్మెల్యే



రాప్తాడు (చైతన్యరథం): ఉమ్మడి అనంతపురం జిల్లా రైతులకు సహకారమందిస్తే ఎలాంటి పంటలనైనా పండించగలరని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ బార్హి రకం ఖర్జూరం సాగు అని ఆమె తెలిపారు. రామగిరి మండలం చెర్లోపల్లి గ్రామానికి చెందిన నారాయణప్ప కుటుంబ సభ్యులు సాగు చేసిన బార్హి రకం ఖార్జుర మొక్కలను ఆమె పరిశీలించారు. పంట గురించి ఎమ్మెల్యే సునీత ఆరా తీశారు. పంట ఏ రకం, దిగుబడులు ఎంత వస్తాయి వంటి వాటి గురించి ఆరా తీశారు. బార్హి అనేది సౌదీ అరేబియా వారితో ఎంఓయూ చేసుకొని ఒక మొక్కను 3వేల 6వందలకు రవాణాతో కలిపి కొనుగోలు చేసినట్టు రైతు తెలిపారు. ఒక ఎకరానికి 75మొక్కలు నుంచి 100 మొక్కల వరకు నాటుతారని.. ఒక ఎకరానికి 5.40లక్షల పెట్టుబడి వస్తుందన్నారు. 3సంవత్సరాలకు కాపుకు వస్తుందని.. కాపుకు వచ్చాక ఎక్స్ పోర్ట్ ద్వారా ఒక ఎకరా పంటకు 3లక్షలకు పైగా ఆదాయం వస్తుందన్నారు. ఈసందర్భంగా రైతు నారాయణప్ప కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సునీత అభినందించారు. ఎడారి ప్రాంతంలో పండించే పంటలను కూడా ఇక్కడ పండించడం చాలా అభినందనీయమన్నారు. ఈ రకం ఖర్జూరం తియ్యగా, మెత్తగా ఉండటం వలన మంచి గిరాకీ ఉంటుందన్నారు. రామగిరి మండలం చెర్లోపల్లి, క్రిష్ణగిరి, పావగడ తాలూకా నాగేపల్లి దగ్గర

# అన్యాక్రాంతమైన మున్సిపల్ రిజర్వ్ స్థలాలను స్వాధీన పరుచుకోండి

●మున్సిపల్ కమిషనర్‌కు టీడీపీ నాయకులు వినతి పత్రం



ధర్మవరం (చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మున్సిపల్ రిజర్వ్ స్థలాలను, రెవెన్యూ రిజర్వు స్థలాలను పెద్ద ఎత్తున కబ్జాలకు పాల్పడి కమర్షియల్ కాంప్లెక్స్ లు కట్టుకున్నారని తక్షణమే వాటిని స్వాధీనం పరుచుకోవాలని పట్టణ తెలుగుదేశంపార్టీ నాయకులు మున్సిపల్ కమిషనర్ని కోరారు. ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ సూచనల మేరకు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి ధర్మవరం పట్టణంలో గత వైసీపీ ప్రభుత్వం హయాంలో కబ్జాలకు గురైన స్థలాలను వాటి సర్వే నెంబర్లతో సహా లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ధర్మవరం పట్టణం 626 సర్వేనెంబర్ ఎల్ సి కె పురంలో కబ్జాకు గురై కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించిన మున్సిపల్ రిజర్వు స్థలాన్ని వెంటనే స్వాధీన పరుచుకోవాలని మున్సిపల్ కమిషనర్ని టీడీపీ నాయకులు కోరారు. మున్సిపల్ రిజర్వ్ స్థలాన్ని కబ్జా చేయడాన్ని తాము హైకోర్టు దృష్టికి తీసుకువెళ్లామని, కోర్టులో కూడా అనుకూలంగా తీర్పు రావడం జరిగిందన్నారు. ఈ కబ్జా గురించి ఇప్పటికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణకి వివరించి వినతి పత్రాలు అందించడం జరిగిందన్నారు. ధర్మవరం రెవిన్యూ డివిజనల్ అధికారికి విచారణ జరిపి తగు నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించడం జరిగిందని వాటిపై విచారణ జరిపిన అప్పటి రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకట శివారెడ్డి తక్షణమే మున్సిపల్ రిజర్వ్ స్థలాన్ని స్వాధీనపరుచుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలు ఇచ్చినట్లు టీడీపీ నాయకులు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. వినతి పత్రాన్ని పరిశీలించిన కమిషనర్ వెంటనే సంబంధిత అధికారులను పిలిపించి తక్షణమే విచారణ జరిపి మున్సిపల్ రిజర్వ్ స్థలాన్ని స్వాధీనపరుచుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# లా అండ్ ఆర్డర్ సమస్యను సృష్టించాలని జగన్ ప్రయత్నాలు..

●పార్టీ కార్యకర్త చనిపోతే కన్నెత్తి చూడని రాక్షసుడు జగన్

●ప్రజలను ఇబ్బందిపెట్టే దుర్మార్గులకు మాత్రమే రెడ్ బుక్... ప్రజలకు కాదు : ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు



మడకశిర (చైతన్యరథం): రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సమస్యలు సృష్టించడం కోసం, గందరగోళాన్ని సృష్టించి ఆ నెపాన్ని రాష్ట్ర ప్రభుత్వంపై నెట్టడం కోసం జగన్మోహన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నాడని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు అన్నారు. జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లి ప్యాలెస్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జగన్మోహన్‌రెడ్డి చెప్పిన అబద్దాలను ఎం.ఎస్.రాజు తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించేలా అబద్దాలు చెప్పిన జగన్మోహన్ రెడ్డి తన తీరు మార్చుకోవాలని కోరారు. మహిళలు, రైతుల సంక్షేమం గురించి మాట్లాడే జగన్ ఒక్కసారి తన పాలనలో తాను వారికి ఏం న్యాయం చేశాడో గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. మడకశిరలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... జగన్ పర్యటన కోసం దరఖాస్తు చేసుకున్న సమయంలో ప్రజా ప్రయోజనాల దృష్ట్యా పోలీసులు వైసీపీ నేతలకు కొన్ని షరతులు విధించారు. వీటిని పట్టించుకోని జగన్మోహన్ రెడ్డి ఇష్టారీతిన నిన్న రోడ్డు షో నిర్వహించాడు. ఈ క్రమంలోనే ఓ వృద్ధుడిని జగన్ కాన్వాయ్‌లోని ఒక వాహనం ఢీకొని ఆ వృద్ధుడు చనిపోయాడు. చిఇరుకు సందుల్లో బహిరంగ సభ సాధ్యం కాదని పోలీసులు చెప్పినా, జగన్ వినలేదు. దీనివల్ల జరిగిన తోపులాటలో మరో వ్యక్తి చనిపోయాడు. ఇలా అమాయకులు చనిపోతే ఆ నెపాన్ని ప్రభుత్వ వైఫల్యంగా ప్రజలకు చూపించాలని జగన్ ప్రయత్నాలు చేస్తున్నాడు.

**నాగమల్లేశ్వరరావు మరణానికి 100శాతం కారణం జగన్మోహన్ రెడ్డే**

జగన్ మాటలను నమ్మిన తన పార్టీ కార్యకర్త నాగమల్లేశ్వరరావు 175కి 175 సీట్లు 2024 ఎన్నికల్లో గెలుస్తామని రూ.30కోట్లు బెట్టింగ్ వేశాడు. 2024 జూన్ 4న కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది, జూన్ 5న నాగమల్లేశ్వరరావు ఆత్మహత్యాయత్నం చేశాడు, జూన్ 9న అతను చనిపోయాడు. కానీ ఈ విషయాన్ని జగన్ తనకు ఇష్టం వచ్చినట్లు అబద్దాలతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని ప్రయత్నం చేశాడు. జగన్మోహన్‌రెడ్డి ఓ సైకోను మించి ప్రవర్తిస్తున్నాడు. రాష్ట్ర ప్రభుత్వం మీద అభాండాలు, నిందలు వేయడానికి, ప్రభుత్వాన్ని అవహేళన చేయడానికి, ప్రభుత్వానికి సంబంధం లేని విషయాన్ని తీసుకొచ్చి రుద్దే ప్రయత్నం చేశాడు. రెడ్ బుక్ గురించి మాట్లాడే జగన్ అది ప్రజలకు సంబంధించినది కాదు అని తెలుసుకోవాలి...వైసీపీ ఐదేళ్ల పాలనలో టీడీపీ కార్యకర్తలు, నాయకులపై దుర్మార్గంగా వ్యవహరించినవారు, చట్టాలను ఉల్లంఘించిన వారి సంగతిని తేల్చడం కోసమే రెడ్ బుక్ ఉంది. అది ప్రజలను ఇబ్బందిపెట్టేది కాదని ఎం.ఎస్ రాజు తెలిపారు.

# ప్రజా సమస్యలు ప్రజాదర్బార్ ద్వారా పరిష్కారం!

●కడపలో అర్జీలు స్వీకరించిన రెడ్డప్పగారి మాధవి, రెడ్డప్పగారి శ్రీనివాస్‌రెడ్డి

కడప (చైతన్యరథం): ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేస్తామని కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి వ్యాఖ్యానించారు. గురువారం కడప నగరంలోని పార్టీ కార్యాలయం నిర్వహించిన ప్రజాదర్బార్‌కు ప్రజల నుంచి పెద్దఎత్తున స్పందన లభించింది. పలు సమస్యలతో వచ్చిన ప్రజల వినతులను ప్రత్యక్షంగా స్వీకరించి, వారి సమస్యలను పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేందుకు సంబంధిత అధికారులకు సూచనలు అందజేశారు. గత ప్రభుత్వం ఎలాంటి పథకాలు అందివ్వలేదని, అందుకే ప్రజలు ప్రజాదర్బార్‌కు తండోపతండాలుగా వస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా ప్రజలకు ఇచ్చిన హామీలను దశల వారీగా నెరవేర్చుతున్నామని రెడ్డప్పగారి మాధవి వెల్లడించారు. ప్రతిఒక్కరికి ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రజల ఆకాంక్షల మేరకు పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, కడప జిల్లా టీడీపీ అధ్యక్షులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# 2029 నాటికి వైసీపీ భూస్థాపితం కావడం ఖాయం

● స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలని పిలుపునిచ్చిన గుమ్మనూరు జయరాం



గుంతకల్లు (చైతన్యరథం): 2029 నాటికి వైసీపీ పూర్తిగా భూస్థాపితం కావడం ఖాయమని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులు సత్తా చాటాలని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వ్యాఖ్యానించారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన సమన్వయ సమావేశంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ... పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని, అందరిని కలుపుకొని పోయే గుణం, పార్టీ కోసం ప్రజల కోసం తెగించే దమ్ము ధైర్యం ఉన్న వారు ముందుకు వచ్చి కమిటీ అధ్యక్షులుగా సభ్యులుగా పేర్లు ఇవ్వండి. కష్టపడి పార్టీ కోసం పని చేసిన వారిని ఎన్నికలలో నిలబెట్టి వారిని గెలిపించుకుని బాధ్యత నాది. మండల కన్వీనర్ పట్టణ అధ్యక్షులు, బూత్ ఇంచార్జ్ యూనిట్ ఇన్చార్జ్ క్లస్టర్ ఇంచార్జ్ కుటుంబసధికార సారథి మరియు వివిధ వర్గాల, కమిటీల అతి పెద్ద తెలుగుదేశం పార్టీ కుటుంబం మనదే. దేశంలోనే కోటిన్నరకు పైగా సభ్యత్వాలు ఉన్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ. నాడు టికెట్టు ఇచ్చిన 30 రోజుల్లోనే నన్ను గెలిపించి ఎమ్మెల్యేగా నిలబెట్టిన మీ అందరి రుణం గుంతకల్ అభివృద్ధి, స్థానిక ఎన్నికలలో కష్టపడిన వారికి పదవులు ఇచ్చి తప్పకుండా మీ రుణం తీర్చుకుంటాను. ప్రజాస్వామ్య పరిపాలన అందిస్తున్న మన కూటమి ప్రభుత్వంలో హక్కులకై పోరాటం కోసం ఎమ్మార్వో ఆఫీస్, మున్సిపల్ ఆఫీస్, ఎంపీడీవో ఆఫీస్ మెట్లు ఎక్కండి తప్ప, పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కకూడదు అనేది నా నిర్ణయం నా అభిప్రాయం. ఆనాడు వైసీపీ ప్రభుత్వంలో మన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై అనేక విధాలుగా కేసులు పెట్టి హింసించారు. ఆ వైసీపీ నాయకులకు చెబుతున్నాను మీ విధంగా మేము గాని చేస్తే వైసీపీ పార్టీ భూస్థాపితం అయిపోతుంది. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులంతా కలిసి మీ అండతో కచ్చితంగా ఈ గుంతకల్ నియోజకవర్గంలో స్థానిక ఎన్నికలలో అన్ని స్థానాలలో మెజారిటీ సాధించి, గెలుపొంది వైసీపీ పార్టీని భూస్థాపితం చేసేద్దామని జయరాం వ్యాఖ్యానించారు.

# లాడెన్‌ను అప్పుడే మర్చిపోయారా

## - ట్రంప్‌తో మునీర్ విందుపై శశిథరూర్ వ్యాఖ్యలు



తిరువనంతపురం: పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసీం మునీర్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విందు ఇవ్వడంపై కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. గతంలో అమెరికాలో విధ్వంసం సృష్టించిన ఒసామా బిన్ లాడెన్‌కు ఆశ్రయం కల్పించడంలో పాకిస్థాన్ పాత్రను అమెరికా మరచిపోకూడదన్నారు.

న్యూయార్క్ నగరంలోని వరల్డ్ ట్రేడ్ సెంటర్ పేలుళ్లలో ప్రధాన సూత్రధారి ఒసామా బిన్ లాడెన్ ఎపిసోడ్‌ను పాక్ బృందాన్ని కలిసిన కొంతమంది అమెరికా చట్టసభ సభ్యులు మరచిపోయినప్పటికీ ఆ దేశ ప్రజలు మాత్రం అంత తొందరగా మరచిపోలేరు. ఇటువంటి ఉగ్రవాదిని ఓ ఆర్మీ క్యాంపు దగ్గర పాక్ దాచిపెట్టిన విషయాన్ని అమెరికన్లు అంత తొందరగా మరచిపోరని శశిథరూర్ పేర్కొన్నారు. ఉగ్రవాదులకు శిక్షణాపరంగా, ఆర్థికంగా మద్దతు ఇవ్వకూడదనే విషయాన్ని పాకిస్థాన్‌కు అమెరికా అధ్యక్షుడు ఈ సందర్భంగా హెచ్చరించి ఉంటారని ఆశిస్తున్నట్లు చెప్పారు.

### భిన్నాభిప్రాయాలు నిజమే థరూర్

కాంగ్రెస్ అగ్రనాయకత్వంలో కొందరితో తనకు భిన్నాభిప్రాయాలు ఉన్న మాట వాస్తవమేనని ఆ పార్టీ సీనియర్ నేత శశి థరూర్ అంగీకరించారు. అయితే, వాటిని పార్టీ అంతర్గత సమావేశంలోనే చర్చిస్తానని అన్నారు. నేను గత 16 సంవత్సరాలుగా కాంగ్రెస్‌లో పనిచేస్తున్నాను. పార్టీతో కొన్ని అభిప్రాయ భేదాలు ఉన్నాయి.. నేను వాటిని పార్టీ లోపల చర్చిస్తాను. ప్రస్తుతం దాని గురించి మాట్లాడాలనుకోవడం లేదు. సమయం రావాలి, అప్పుడు దాని గురించి చర్చిస్తానని ఎంపీ థరూర్ చెప్పారు.

ఆపరేషన్ సిందూర్‌పై ఏర్పాటైన ఓ అఖిలపక్ష బృందానికి నాయకత్వం వహించిన థరూర్.. ప్రధాని మోదీని కలిసిన సందర్భంలో ఆ పర్యటన గురించి తప్ప వేరే విషయాలేవీ చర్చించలేదని స్పష్టం చేశారు. దేశానికి ఏదైనా సమస్య తలెత్తినప్పుడు, దేశంతో నిలబడటం మా బాధ్యత. దేశానికి నా సేవ అవసరమైనప్పుడు, నేను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని కూడా అని థరూర్ తేల్చి చెప్పారు.

# దేశీయ భాషలే మన సంస్కృతికి చిహ్నాలు

## - ఇంగ్లీష్‌లో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి
## - కేంద్ర హెూంమంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ: జాతి ఐక్యతకు భారతీయ భాషలే ఆత్మలాంటివని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అన్నారు. గురువారం న్యూఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో మాజీ ఐఏఎస్ అధికారి అశ్‌తోష్ అగ్నిహెూత్రి రచించిన పుస్తకాన్ని కేంద్ర మంత్రి అమిత్ షా అవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అమిత్ షా మాట్లాడుతూ విదేశీ భాషలకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయని, అలాంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవన్నారు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలని పేర్కొన్న ఆయన.. అవి మనుగడలో లేకుంటే నిజమైన భారతీయులుగా ఉండలేమని వ్యాఖ్యానించారు. ఈ దేశంలో ఇంగ్లీషులో మాట్లాడేవారు సిగ్గుపడే రోజులు వస్తాయి. అటువంటి సమాజం ఏర్పడే రోజులు ఎంతో దూరంలో లేవు. మన దేశ భాషలే మన సంస్కృతికి రత్నాలు. మన భాషలే లేకుంటే మనం నిజమైన భారతీయులుగా ఉండలేం. దేశ భాషా వారసత్వాన్ని పునరుద్ధరించే సమయం ఆసన్నమైంది. ఇందుకోసం అందరం ప్రయత్నం చేయాలని అమిత్ షా పిలుపునిచ్చారు. మన దేశాన్ని, మన సంస్కృతిని, మన మతాన్ని అర్థం చేసుకునేందుకు ఏ పరాయి భాష సరిపోదన్నారు. విదేశీ భాషలతో సంపూర్ణ భారతీయ భావనను ఊహించుకోలేమన్నారు. అయితే, ఇది ఎంత కష్టమో తనకు తెలుసని, అయినప్పటికీ ఇందులో భారత సమాజం విజయం సాధిస్తుందన్న విశ్వాసం ఉందన్నారు. మన దేశంతోపాటు ప్రపంచాన్ని కూడా మన సొంత భాషలతోనే నడిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.



సివిల్ సర్వీసెస్ అధికారుల శిక్షణ కార్యక్రమంలో మార్పు అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన సాహిత్యాన్ని ప్రశంసించారు. ఇది సమాజానికి ఆత్మ వంటిదన్నారు. మన దేశం కటిక చీకటి యుగంలో మునిగిపోయినప్పుడు సైతం సాహిత్యం.. మన మతం, స్వేచ్ఛ, సంస్కృతి దీపాలను వెలిగించిందని అమిత్ షా గుర్తు చేశారు. ప్రభుత్వం మారినప్పుడు.. ఎవరూ దానిని వ్యతిరేకించరన్నారు. కానీ ఎవరైనా మన మతం, సంస్కృతి, సాహిత్యాన్ని తాకడానికి ప్రయత్నించినప్పుడు మాత్రం మన సమాజం వారిని ఎదుర్కొని ఓడించిందని గుర్తు చేశారు. అందుకే సాహిత్యం.. మన సమాజానికి ఆత్మ వంటిదని కేంద్ర మంత్రి అమిత్ షా విశ్లేషించారు.

# దూసుకొస్తున్న క్షిపణులు..బాంబుల మోత

## భయంతో వణికిపోయామని చెప్పిన భారతీయ విద్యార్థులు - ఇరాన్‌నుంచి ఢిల్లీ చేరిన 110 మంది



న్యూఢిల్లీ: ఇజ్రాయెల్ దాడులతో దద్దరిల్లుతున్న ఇరాన్ నుంచి బయలపడి ఇండియా చేరుకున్న విద్యార్థులు అక్కడి భయానక పరిస్థితుల గురించి వర్ణించారు. క్షిపణులు దూసుకొస్తున్నాయి. బాంబుల మోత భయపడుతోంది. అదో భయంకరమైన కాళరాత్రి. ఏం జరుగుతుందో తెలియక, ఏం చేయాలో పాలుపోక బొమ్మల్లా నిల్చుండి పోయామని ఇరాన్ లోని భారతీయ విద్యార్థులు వారు ఎదుర్కొన్న భయానక పరిస్థితిని వివరించారు. ఇరాన్‌లో చిక్కుకు పోయిన భారతీయులను వెనక్కి రప్పించేందుకు కేంద్రం 'ఆపరేషన్ 'సింధు'ను ప్రారంభించిన సంగతి తెలిసిందే. తొలిసారిగా ఊర్మియా. యూనివర్సిటీకి చెందిన 90 మంది మెడికల్ విద్యార్థులతో సహా 110 మంది ఢిల్లీ చేరుకున్నారు. తొలుత టెహ్రాన్ నుంచి పొరుగుదేశం అర్మేనియాకు వెళ్లి.. అక్కడి నుంచి స్వదేశానికి పయనమయ్యారు. ఢిల్లీలో దిగిన మీర్ ఖలీఫ్ అనే ఎంబీబీఎస్ విద్యార్థి మీడియాతో మాట్లాడుతూ.. క్షిపణులు, బాంబులను ప్రత్యక్షంగా చూశాం. బాంబు దాడుల తీవ్రతకు భవనాలు కంపించిపోయాయి. అక్కడ భయానక వాతావరణం ఉంది. ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో మా పక్క భవనంలో నివసిస్తున్న ఓ వ్యక్తి చనిపోయాడు. ఇంకా చాలా మంది భారతీయ విద్యార్థులు అక్కడ చిక్కుకున్నారు. వారంతా తొందర్లోనే స్వదేశానికి రావాలి. ఇరాన్‌లో ఉన్నవారిని రప్పించేందుకు భారత ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. ఇండియన్ ఎంబసీ మమ్మల్ని సంప్రదించిన తర్వాతే ఇంటికి చేరగలమన్న నమ్మకం ఏర్పడింది. మీడియాలో కనిపిస్తున్న దృశ్యాలు యదార్థం. అక్కడ భీతావహ పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు.

### మిగతావారినీ రప్పిస్తాం

ఇరాన్ నుంచి భారత్‌కు చేరుకున్న వైద్య విద్యార్థులకు కేంద్ర మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ స్వాగతం పలికారు. ఢిల్లీ ఎయిర్‌పోర్టుకు వెళ్లి వారితో నేరుగా మాట్లాడారు. అక్కడి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మిగతా వారిని కూడా స్వదేశానికి రప్పించేందుకు కేంద్రం తీవ్ర కసరత్తు చేస్తోందని చెప్పారు. తుర్క్‌మెనిస్థాన్ మీదుగా మరికొందర్ని రప్పించేందుకు ఇప్పటికే విమానాలు సిద్ధం చేసి ఉంచినట్లు చెప్పారు. అవసరమైన అనుమతులు రాగానే కార్యాచరణ అమలు చేస్తామన్నారు.

# దెబ్బతిన్న విమానం బ్లాక్‌బాక్స్

## - డేటా రికవరీ కోసం అమెరికాకు

న్యూఢిల్లీ: ఈ నెల 12న అహ్మదాబాద్ నుంచి లండన్‌కు టేకాఫ్ అయిన విమానం కొన్ని నిమిషాల్లోనే కుప్పకూలి దగ్ధమైన ఘోర ప్రమాదంలో 270 మందికిపైగా మరణించారు. అయితే ఈ విమానానికి సంబంధించిన బ్లాక్‌బాక్స్ దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ బ్లాక్‌బాక్స్‌ను విదేశాలకు పంపేందుకు కేంద్రం చర్యలు చేపట్టనున్నట్లు సమాచారం. దీనిని అమెరికాకు పంపి.. అందులోని డేటాను వెలికి తీసేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి.

వాషింగ్టన్ డీసీలోని నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డుకు ఈ బ్లాక్ బాక్స్‌ను పంపనున్నారు. బ్లాక్ బాక్స్‌లో రెండు విభాగాలు ఉంటాయి. అవి కాక్‌పిట్ వాయిస్ రికార్డు, ఫ్లయిట్ డేటా రికార్డు. విమానం ప్రమాదానికి గురైన సమయంలో ఏం జరిగిందనే విషయం వీటిలో నిక్షిప్తమై ఉంటుంది. ఈ బ్లాక్ బాక్స్‌లో నిక్షిప్తమైన డేటా వెలికి తీస్తేనే కానీ.. ఈ విమాన ప్రమాదానికి గల కారణాలు ఏమిటనే దానిపై ఒక స్పష్టత వచ్చే అవకాశముందని తెలుస్తోంది.

జూన్ 12వ తేదీన అహ్మదాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి లండన్‌కు ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయింది. ఈ విమానం టేకాఫ్ అయిన కొన్ని నిమిషాలకే బీజే కాలేజీ హాస్టల్‌పై కుప్పకూలి దగ్ధమైంది. ఈ ప్రమాదంలో విమానంలోని ఒక్క ప్రయాణికుడి మినహా 229 మంది ప్రయాణికులు, 12 మంది విమాన సిబ్బందితోపాటు బీజే హాస్టల్‌లోని 29 మంది మెడికోలు మరణించిన సంగతి తెలిసిందే. ఆ కొద్ది రోజలకు విమానం బ్లాక్ బాక్స్‌ను బీజే కాలేజీ హాస్టల్ వద్ద కనుగోన్నారు. దీనిని విమానయాన శాఖ ఉన్నతాధికారులు స్వాధీనం చేసుకుని... అందులోని డేటాను వెలికి తీసే ప్రయత్నం చేశారు. అయితే ఈ ప్రమాద ఘటనలో ఈ బ్లాక్ బాక్స్ దెబ్బతిన్నట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో దీనిని అమెరికా పంపి.. డేటాను రివకరీ చేసేందుకు కేంద్రం ఆగమేఘాల మీద చర్యలు చేపట్టింది. మరోవైపు ఈ ప్రమాదంలో మరణించిన వారి మృతదేహాలను బంధువులకు అప్పగించే ప్రక్రియ కొనసాగుతోంది. మరికొద్ది రోజుల్లో ఈ ప్రక్రియ సైతం పూర్తికానుంది.

# ఫోన్‌లో 13 వేల అసభ్యకర ఫొటోలు, వీడియోలు

బళ్లారి: ఆడవారి పేరుతో సోషల్ మీడియా ఖాతాలు సృష్టించి అశ్లీల వీడియోలతో బెదిరింపులకు పాల్పడుతున్న ఓ యువకుడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు అతడి ఫోన్ చెక్ చేసి చూడగా.. 13వేల అసభ్యకర ఫొటోలు, వీడియోలు బయటపడ్డాయి. అతడు చేసే పనుల గురించి తెలిసి పోలీసులే షాక్ అయ్యారు. కర్ణాటక రాష్ట్రం బళ్లారిలోని సందూరుకు చెందిన శుభం కుమార్ మనోజ్ ప్రసాద్ సింగ్ అనే 25 ఏళ్ల యువకుడు కంప్యూటర్ సాఫ్ట్‌వేర్‌లో డిప్లొమా చదివాడు. ఢిల్లీలో చదువుకున్న అతడు సందూరు వచ్చాడు. అక్కడ సెక్యూరిటీ గార్డుగా పని చేస్తున్నాడు. సోషల్ మీడియాలో ఆడవాళ్ల పేరుతో ఫేక్ అకౌంట్స్ క్రియేట్ చేశాడు. వాటిలో మహిళలు, అమ్మాయిలకు సంబంధించిన అశ్లీల వీడియోలు, ఫొటోలు షేర్ చేస్తూ ఉన్నాడు. అంతేకాదు.. సోషల్ మీడియా ద్వారా ఆడవాళ్లతో పరిచయం పెంచుకునే వాడు. న్యూడ్ వీడియో కాల్స్ చేయమని బలవంతం చేసే వాడు. వాళ్లు ఇందుకు ఒప్పుకోకపోతే తన క్రూర బుద్ధి బయటపెట్టేవాడు. వాళ్ల పేరుతో ఫేక్ అకౌంట్ క్రియేట్ చేసేవాడు. అందులో అశ్లీల ఫొటోలు, వీడియోలు పెట్టేవాడు. ఈ నేపథ్యంలోనే ముంబైకి చెందిన ఓ యువతి పేరు మీద ఫేక్ అకౌంట్ క్రియేట్ చేశాడు. అశ్లీల ఫొటోలు, వీడియోలు అందులో షేర్ చేశాడు. దీంతో ఆ యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు మొదలెట్టారు. గూగుల్ ఆధారంగా శుభం ఎక్కడ ఉన్నాడో కనిపెట్టారు. అతడ్ని అరెస్ట్ చేశారు. పోలీసులు అతడి ఫోన్ చెక్ చేసి చూడగా.. 13 వేల మంది ఆడవాళ్లకు సంబంధించిన అశ్లీల ఫొటోలు, వీడియోలు బయటపడ్డాయి. శుభం 10 ఫేక్ అకౌంట్స్ క్రియేట్ చేసినట్లు తెలిసింది. అంతేకాదు.. ఫేక్ అకౌంట్స్ కోసం అతడు ఏకంగా 90 మెయిల్ ఐడీలు క్రియేట్ చేసుకున్నట్లు బయటపడింది.

చైతన్యరథం

## వాషింగ్టన్‌కు హఠాత్తుగా
# ‘ఫ్లయింగ్ పెంటగాన్’




ఇరాన్‌పై దాడిని ప్రారంభించే విషయంలో అమెరికా అధ్యక్షుడు మల్లగుల్లాలు పడుతున్నవేళ డూమ్స్ డే (ప్రళయకాల) విమానం రాజధానికి చేరుకోవడం ఉత్కంఠగా మారింది. టెహ్రాన్ అణు కేంద్రాలే లక్ష్యంగా వాషింగ్టన్ కూడా దాడులు ప్రారంభించవచ్చనే ప్రచారం జోరందుకుంది. వాస్తవానికి అణుదాడి సమయంలో అమెరికా రక్షణ మంత్రి సహా కీలక కార్యవర్గం అత్యధిక సమయం గాల్లో ఉండేందుకు నిర్మించిన ఫ్లయింగ్ కమాండ్ సెంటర్ ఇది.

**ఏమిటీ ఎగిరే కమాండ్ సెంటర్..!**

బోయింగ్ ఈ-4బీ శ్రేణి విమానాన్ని అమెరికా కీలక మంత్రులు, అధికారులను రక్షించేందుకు నిర్మించారు. బోయింగ్ 747-200బీ మోడల్లో ప్రత్యేకంగా మార్పులు చేసి నేషనల్ ఎమర్జెన్సీ ఎయిర్‌బార్న్ కమాండ్ పోస్ట్’ ప్రోగ్రాం కింద దీనిని తయారు చేశారు. ఈ ఎయిర్‌క్రాఫ్ట్ నైట్ వాచ్’ పేరిట పిలుస్తారు. అమెరికా వాయుసేన నియంత్రణలో ఇది ఉంటుంది. అమెరికా అధ్యక్షుడు సహా నేషనల్ కమాండ్ అథారిటీకి సేవలు అందిస్తుంది. అమెరికా అమ్ములపొదిలో ఇలాంటివి నాలుగు విమానాలున్నాయి. ఇందులో సిబ్బంది సహా కలిసి 112మంది వరకు ప్రయాణించవచ్చు. ఏకధాటిగా 12 గంటలపాటు నైట్‌వాచ్ గాల్లో ఉండి.. 7,000 మైళ్లు ప్రయాణించగలదు. ఇక రీఫ్యూయలింగ్ చేసుకొని వారంపాటు గగనతలంలోనే ఉండొచ్చు. ఇప్పటి వరకు అత్యధికంగా 35.4 గంటలు గాల్లో ఉంది.

**ప్రత్యేక సౌకర్యాలు..**

ఇది సైబర్ దాడులు, అణుపేలుళ్ల ప్రకంపనలు, ఎలక్ట్రోమాగ్నెటిక్ ఎఫెక్టును తట్టుకోగలదు. థర్మల్, న్యూక్లియర్ షీల్డింగులు దీనికి అమర్చారు. ప్రపంచంలో ఎక్కడి నుంచైనా.. ఎవరితోనైనా దీనిలోని కమ్యూనికేషన్లు వాడి మాట్లాడవచ్చు. దీని రే డోమ్లో మొత్తం 67 శాటిలైట్ డిష్‌లు, యాంటెన్నాలున్నాయి. శత్రువుపై ప్రతిదాడి చేసే సామర్థ్యాలు ఈ-4బీకి ఉన్నాయి. నైట్‌వాచ్‌లోని మూడు అంతస్తుల్లో మొత్తం 18 బంకులు, బ్రీఫింగ్ రూమ్, టీమ్ వర్క్ ఏరియా, కాన్ఫరెన్స్ రూమ్, కమాండ్ రూమ్, ప్రత్యేకమైన విశ్రాంతి ప్రదేశాలు ఉన్నాయి. అత్యవసర సమయాల్లో దీనిని ‘ఫ్లయింగ్ పెంటగాన్’గా వ్యవహరిస్తారు. గతంలో జార్జి డబ్ల్యూ బుష్ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు నాటి రక్షణ మంత్రి డొనాల్డ్ రమ్స్‌వెల్డ్ ఎక్కువగా దీనిని వాడేవారు. కొన్నాళ్ల క్రితం ఈ విమానాలను కొత్త వాటితో భర్తీ చేయడానికి సియర్రా నెవాడ కార్పొరేషన్‌కు 13 బిలియన్ డాలర్ల కాంట్రాక్టును ఇచ్చారు.

**ఉద్రిక్తతల వేళ..**

బేషరతుగా ఇరాన్ లొంగిపోవాలని ట్రంప్ డిమాండ్ చేయడం.. తాము తలొగ్గే ప్రసక్తే లేదని ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ తేల్చి చెప్పడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. తాజాగా నైట్‌వాచ్ విమానం లూసియానాలోని బోస్సియర్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్ నుంచి మంగళవారం సాయంత్రం 6 గంటలకు బయల్దేరి 10 గంటలకు మేరీల్యాండ్‌లో జాయింట్ బేస్ ఆండ్రూస్‌కు చేరుకొంది. దీనిని ఫ్లైట్ రాడార్ 24 ధ్రువీకరించింది. ఈ విమానం సాధారణంగా జారీ చేయాల్సిన ఆర్డర్ 6 కాల్‌సైన్ బదులు.. ఆర్డర్ 1 కాల్ సైన్ జారీ చేసినట్లు దానిలో ఉంది.

# హర్మూజ్‌కూడా మాకొక ఆప్షన్

## - యుద్ధం నేపథ్యంలో ఇరాన్ కీలక వ్యాఖ్యలు




ఇజ్రాయెల్- ఇరాన్ యుద్ధం తీవ్ర రూపం దాల్చుతున్న నేపథ్యంలో ఇరాన్ కీలక వ్యాఖ్యలు చేసింది. హర్మూజ్ జలసంధిని కూడా మూసివేసే ఆప్షన్ తమ వద్ద ఉందని వెల్లడించింది. శత్రువులపై ప్రతీకారం తీర్చుకునేందుకు ఈ జలసంధిని మూసివేయడం కూడా ఓ మార్గమని ఇరాన్ పార్లమెంట్ జాతీయ భద్రతా కమిటీ సభ్యుడు బెహ్నాం సయీదీ గురువారం మీడియాకు తెలిపారు. పాశ్చాత్య దేశాలు తీవ్రంగా ఒత్తిడి చేసిన సమయంలో గతంలోనూ హర్మూజ్ జలసంధిని మూసివేస్తామని ఇరాన్ బెదిరించింది. ప్రపంచ వ్యాప్తంగా రోజువారీ చమురు అవసరాల్లో 20శాతం హర్మూజ్ ద్వారానే రవాణా అవుతోంది. ప్రపంచ చమురు మార్కెట్‌కు హర్మూజ్ జలసంధి జీవనాడి. అరేబియా సముద్రంలో ఓమన్‌కు చెందిన ముసాండం ద్వీపకల్పం- ఇరాన్ మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జలసంధి ఇది. దీనిలో ఓచోట అత్యంత ఇరుకుగా కేవలం 33 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఈ మార్గంనుంచి నిత్యం 2 కోట్ల పీపాల చమురు వివిధ దేశాలకు వెళ్తుంది. సౌదీ, ఇరాన్, యూఏఈ, కువైట్, ఇరాక్‌నుంచి ఎగుమతి అవుతోంది. ఇక లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ రవాణాకు కూడా అత్యంత కీలకం. మూడింట ఒకవంతు ఎల్ఎన్జీ కూడా ఇక్కడినుంచే వివిధ దేశాలకు చేరుతుంది.

**బుషెహర్ అణు విద్యుత్కేంద్రంపై దాడులు ఆపాలి: రష్యా**

ఇరాన్‌లోని బుషెహర్ అణువిద్యుత్ కేంద్రంపై ఇజ్రాయెల్ దాడులకు పాల్పడుతున్న నేపథ్యంలో రష్యా స్పందించింది. తక్షణమే దాడులను ఆపాలని ఆ దేశానికి విజ్ఞప్తి చేసింది. ఈమేరకు రష్యా విదేశాంగశాఖ మంత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. పర్షియన్ గల్ఫ్‌లోని బుషెహర్ ప్రాంతంలో ఈ అణు విద్యుత్ కేంద్రం ఉంది. ఇరాన్ ఏర్పాటు చేసుకున్న ఒకే ఒక వాణిజ్యస్థాయి అణు విద్యుత్ కేంద్రమిది. ఇది టెహ్రాన్ నగరానికి 750 కిలోమీటర్ల దూరంలో ఉంది. దీని నిర్మాణంలో ఇరాన్‌కు రష్యా సాయమందించింది. రష్యాలో ఉత్పత్తి అయిన యురేనియం ఈ అణు విద్యుత్కేంద్రానికి ఇంధనంగా ఉపయోగపడుతోంది.

### ఇజ్రాయెల్ పెద్దాసుపత్రిపై
## ఇరాన్ క్షిపణి దాడి



ఇరాన్ క్షిపణులు నేడు ఇజ్రాయెల్‌పై విరుచుకుపడ్డాయి. ఈ క్రమంలో బీరెవాలోని సొరొక ఆస్పత్రిని తాకాయి. ఈ దాడిలో చాలామంది తీవ్రంగా గాయపడ్డారు. క్షిపణి కారణంగా ఆస్పత్రి తీవ్రంగా దెబ్బతిన్నట్టు దాని ప్రతినిధి వెల్లడించారు. దీంతో చికిత్స నిమిత్తం బాధితులు ఎవరూ తమవద్దకు రావద్దని సదరు ప్రతినిధి అభ్యర్థించారు. ఇజ్రాయెల్‌లోని ప్రముఖ మెడికల్ సెంటర్లలో ఇది ఒకటి.

**త్రుటిలో తప్పిన పెనుప్రమాదం**

వాస్తవానికి మొన్నటివరకు ఈ మెడికల్ సెంటర్ భవనం చాలా రద్దీగా ఉంది. కానీ, నేడు దాడికి గురైన ఫ్లోర్‌ను నిన్ననే ఖాళీ చేయించారని అంబులెన్స్ సర్వీస్ హెడ్ ఎలిబెన్ వెల్లడించారు. దీంతో చాలామంది ప్రాణాలు కాపాడినట్లైందన్నారు. ఇరాన్ ఈ దాడిలో డజన్ల కొద్దీ బాలిస్టిక్ మిసైల్స్ వాడినట్లు నిపుణులు చెబుతున్నారు. ఇవి చాలావరకు పౌర నివాసాలు, కార్యాలయాలపై పడ్డాయని సైన్యం తెలిపింది. దీంతో హెూం ఫ్రంట్ కమాండ్ సిబ్బంది తక్షణమే సహాయక చర్యలు చేపట్టింది.

ఇరాన్ చర్య యుద్ధ నేరం..

సొరొక మెడికల్ సెంటర్‌పై ఇరాన్ దాడి యుద్ధనేరం కిందకు వస్తుందని ఇజ్రాయెల్ ఆరోగ్యశాఖ మంత్రి ఉరియల్ బుసో పేర్కొన్నారు. “ఇది ఇరాన్ పాలకులు చేసిన నేరం. ఉద్దేశపూర్వకంగా అమాయక ప్రజలు, ప్రాణాలు కాపాడే వైద్య సిబ్బందిని లక్ష్యంగా చేసుకొన్నారు. ఆరోగ్య శాఖ ఇటువంటి పరిణామాలకు ముందే సిద్ధపడింది. తక్షణమే స్పందించిన వారికి ధన్యవాదాలు” అని పేర్కొన్నారు.

## ఫైర్ టెస్టులో స్టార్‌షిప్ బ్లాస్ట్

### ఎలాన్ మస్క్‌కు ఎదురు దెబ్బ

అంతరిక్ష రంగంపై మరింత పట్టు సాధించేందుకు ప్రయత్నిస్తోన్న అమెరికా వ్యాపార దిగ్గజం ఎలాన్ మస్క్‌కు చెందిన స్పేస్ ఎక్స్ సంస్థకు ఇటీవల వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. తాజాగా ఈ సంస్థకు చెందిన పదో స్టార్‌షిప్ ఫైర్ టెస్టు సమయంలో పేలిపోయింది. దీనికి సంబంధించిన దృశ్యాలు నెట్టింట వైరల్‌గా మారాయి. స్పేస్ ఎక్స్ బుధవారం (స్థానిక కాలమానం ప్రకారం) అమెరికాలో టెక్సాస్‌లోని పరీక్ష కేంద్రం వద్ద ఈ స్టార్‌షిప్‌ను పరీక్షించేందుకు ఉంచింది. ఈక్రమంలో అది పరిశీలన దశలోనే పేలిపోయింది. స్పేస్ ఎక్స్ సహా స్థానిక అధికారులు కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించారు. కాగా.. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని టెక్సాస్ అధికారులు తెలిపారు. స్థానిక అధికారులతో కలిసి ఈ ప్రాంతాన్ని సురక్షితంగా ఉంచేందుకు ప్రయత్నిస్తున్నామని స్పేస్ ఎక్స్ తెలిపింది. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారింది. ఇదిలాఉండగా... ఇటీవల స్పేస్‌ఎక్స్ సంస్థకు వరుసగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. సుదూర అంతరిక్ష యాత్రల కోసం రూపొందించిన స్టార్‌షిప్ మెగా రాకెట్ ఇప్పటికే మూడుసార్లు విఫలమైంది.. తొలుత నింగిలోకి విజయవంతంగా దూసుకెళ్లినా.. తర్వాత ఈ భారీ రాకెట్లు గాలోనే పేలిపోయాయి.

# సందడిగా డెన్మార్క్ కైట్ ఫెస్ట్

ప్రపంచంలోనే అతి పెద్ద కైట్ ఫెస్టివల్.. డెన్మార్క్‌లోని ఫానో తీరంలో సందడిగా సాగింది. కైట్ ఫెస్టివల్‌ను తిలకించడానికి పలు దేశాలనుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా రూపొందించిన పతంగులను ఎగురవేశారు.

గత 40ఏళ్ల నుంచి ఈ కైట్ ఫెస్టివల్‌ను నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈసారి మరింత కళాత్మకంగా జరుపుతున్నట్టు వివరించారు. ఇందుకు కోసం గాలిపటాలు ఎగుర వేసేవారు సైతం ప్రత్యేక వేషధారణలో రావాల్సిందిగా కోరినట్లు వారు చెప్పారు.



# నన్ను నేను తెలుసుకోవాలి

బాలీవుడ్ స్టార్ హీరో అభిషేక్ బచ్చన్ పెట్టిన ఇన్‌స్టా పోస్ట్ ప్రస్తుతం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. తాను ఈ జనసమూహం నుంచి కొన్ని రోజులు దూరంగా ఉండాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. సోషల్ మీడియాలో అరుదుగా కనిపించే అభిషేక్ బుధవారం రాత్రి ఓ సందేశాన్ని పంచుకున్నారు. "నేను కొన్ని రోజులు అన్నిటికీ దూరంగా ఉండాలను కుంటున్నాను. ఈ జనసమూహానికి దూరంగా ఉంటూ నన్ను నేను తెలుసు కోవాలనుకుంటున్నా. నాకెంతో ఇష్టమైన వారికోసం ఉన్నదంతా ఇచ్చేశాను. ఇప్పుడు నాకోసం సమయం కేటాయించు కోవాలనిపిస్తోంది. నన్ను నేను తెలుసు కోవడానికి సమయం కావాలి" అనే సందేశాన్ని షేర్ చేశారు. 'కొన్నిసార్లు నిన్ను నువ్వు తెలుసుకోవాలంటే.. అంద రికీ దూరంగా ఉండాలి' అని ఈ పోస్టుకు కామెంట్ పెట్టారు. ప్రస్తుతం ఇది వైరల్ అవుతుండగా.. అభిమానులు రకరకాలు గా స్పందిస్తున్నారు. 'మీరు కొన్ని రోజులు నటనకు విరామం తీసుకుంటున్నారా' అని ఒకరు అడగ్గా.. 'త్వరలోనే కొత్త అభిషేక్‌ను చూస్తాం' అంటూ మరొక నెటిజన్ తన అభిప్రాయాన్ని కామెంట్ చేశారు. ఇక అభిషేక్ కనిపించిన చివరి చిత్రం 'హౌస్‌ఫుల్ 5'. అక్షయ్‌కుమార్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఈ సినిమాలో రితేశ్ దేశ్‌ముఖ్, జాక్వలిన్ ఫెర్నాండెజ్, సంజయ్‌దత్, జాకీ ష్రాఫ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. తరుణ్



దర్శకత్వంలో కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందింది. ఇటీవల ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా పాజిటివ్ స్పందన సొంతం చేసుకుంది. ప్రస్తుతం అభిషేక్ 'రాజా శివాజీ'లో నటిస్తున్నారు. రితేశ్ దేశముఖ్ దీనికి దర్శకుడు. జెనీలియా నిర్మాత. ఛత్రపతి శివాజీ మహారాజ్ కథగా ఇది రూపొందుతోంది.

## బ్లో అప్

రష్మిక మందన్న



# ఏపీలో కుబేర టికెట్ ధరల పెంపు



నాగార్జున, ధనుష్, రష్మిక కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'కుబేర' శేఖర్ కమ్ముల దర్శకుడు. జూన్ 20న తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదలవుతోంది. ఏపీలో టికెట్ ధరల పెంపునకు ప్రభుత్వం అనుమతిచ్చింది. మల్టీప్లెక్స్, సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.75 వరకూ పెంచుకునే వెసులుబాటు కల్పించింది. సినిమా విడుదలైన తేదీనుంచి 10 రోజులపాటు ధరలు అమల్లో ఉంటాయి. తెలంగాణలో మాత్రం టికెట్ ధరల విషయంలో ఎలాంటి మార్పూ లేదు. ఈ విషయమై చిత్ర బృందం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోలేదని సమాచారం. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని మల్టీప్లెక్స్, సింగిల్ స్క్రీన్ థియేటర్స్‌లో టికెట్ ధరలు యథాతథంగా ఉండనున్నాయి. ఇక 'కుబేర' మూవీ రన్‌టైమ్ అందరినీ ఆశ్చర్య పరుస్తోంది. 3 గంటల 2 నిమిషాలకు పైనే మూవీ రన్‌టైమ్ ఉండటం గమనార్హం. ఇప్పటివరకూ అగ్ర కథానాయకులు, భారీ విజువల్ ఎఫెక్ట్స్ కలిగిన చిత్రాలు మాత్రమే 3 గంటలకు పైన ఉన్నాయి. సోషల్ డ్రామా ఈ స్థాయిలో రన్‌టైమ్ కలిగి ఉండటం సినిమా కంటెంట్‌పై టీముకున్న నమ్మకాన్ని చెప్పకనే చెబుతోంది.




### డైరెక్ట్‌గా ఓటీటీకి


# కాళిధర్ లాపత

బాలీవుడ్ అగ్ర కథానాయకుడు అభిషేక్ బచ్చన్ తన తర్వాత సినిమా విడుదల తేదీని ప్రకటించారు. మధుమిత దర్శ కత్వంలో రానున్న 'కాళిధర్ లాపత'ను డైరెక్ట్‌గా ఓటీటీ వేదికగా విడుదల చేయ నున్నట్టు తెలిపారు. ఈవిషయాన్ని వెల్లడిస్తూ ఓ ఆసక్తికర పోస్టర్‌ను పంచుకున్నారు. అభిషేక్ ప్రధాన పాత్రలో రూపొందిన ఈ చిత్రం జీ 5వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ సినిమా పోస్టర్ పంచుకున్న అభిషేక్.. 'కొన్నిసార్లు అన్నీ కోల్పోవడం కూడా మంచిదే. అక్కడి నుంచే అసలు కథ మొదల వుతుంది. ఎన్నో కలలు, మలుపుల మధ్య మనకు విలువ నిచ్చే వ్యక్తులను కలుసు కుంటాం" అని క్యాప్షన్ పెట్టారు. అనాథ పిల్లల చుట్టూ తిరిగే కథగా ఇది రూపొం దుతున్నట్టు తెలుస్తోంది. 'కరుప్పు దురై' అనే తమిళ సినిమాకు రీమేక్‌గా ఇది ముస్తాబవుతోం ది. ఈ సినిమా ఎక్కువ భాగం భోపాల్లో తెరకెక్కించారు.

# బిడియంతోనే బయటపడ్డా

టాలీవుడ్ హీరోల వాట్సాప్ గ్రూప్ నుంచి తాను బయటకు వచ్చేయడానికి గల కారణాన్ని తెలిపారు. నటుడు మంచు విష్ణు. ఆయన నటించిన 'కన్నప్ప' ప్రచారంలో భాగంగా జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ గ్రూప్ గురించి మాట్లాడారు. ఇందులో టాలీవుడ్ హీరోలు చాలా మంది ఉన్నట్టు తెలిపారు. 'రానా, రామ్‌చరణ్, బన్నీ అందరూ ఉన్న టాలీవుడ్ వాట్సాప్ గ్రూప్ నుంచి మీరు ఎందుకు బయటకు వచ్చారు?' అనే ప్రశ్నకు విష్ణు సమాధానమిచ్చారు. "రానా, బన్నీలు ఆ వాట్సాప్ గ్రూప్ ప్రారంభించారు.నేను కూడా ఒకప్పుడు అందులో ఉండేవాడిని. ఆ గ్రూప్‌లో హీరోయిన్లు కూడా చాలామంది ఉన్నారు. దీంతో నాకు అందులో చాట్ చేయాలంటే బిడియంగా అనిపించేది. అందుకే ఎగ్జిట్ అయ్యాను. ఏదైనా ఉంటే నాకు పర్సనల్ మెసేజ్ చేయండి అని బన్నీ, రానాలకు చెప్పాను. మేమంతా కలిసి పెరిగాం. ఎవ రికి ఏ అవసరం వచ్చినా ఒక్క ఫోన్‌తో కలిసిపోతాం. మా మధ్య ఓ ఎమోష నల్ రిలేషన్ షిప్ ఉంది. మా తల్లి దండ్రులు మాకు నేర్పిన గొప్ప విష యాల్లో ఇలా కలిసిఉండడం కూడా ఒకటి.దాన్ని మేము కొనసాగిస్తున్నాం" అని చెప్పారు. గతంలో ఓ ఇంటర్వ్యూలో నాని కూడా ఈ వాట్సాప్ గ్రూప్ గురించి చెప్పిన విషయం తెలిసిందే. తెలుగు ఇండస్ట్రీకి చెందిన ఓ గ్రూప్ ఉందని అందులో ఏకంగా 140 మం దికి పైగా నటీనటులున్నారని ఆయన చెప్పారు. ట్రైలర్లు, అప్డేట్లు పంచు కుంటూ ఉంటారని నాని తెలిపారు. అది ఒకప్పుడు ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండేదని అన్నారు.





# కొత్త రూల్స్‌పెట్టిన ఆమిర్

ప్రమోషన్లు చేయడంలో ఎప్పుడూ ముందుంటారు బాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఆమిర్ ఖాన్. ఆయన నటించిన 'సితార జమీన్ పర్' జూన్ 20న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఆమిర్ కొన్ని కొత్త రూల్స్ పెట్టారంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ సినిమా ట్రైలర్ విడుదలైన నాటినుంచి ఆమిర్ వరుస ఇంటర్వ్యూలు, పాడ్కాస్టులు ఇస్తూ ఆసక్తిని రెట్టింపు చేశారు. ?

ఇప్పుడు ఆయన తీసుకున్న కొన్ని నిర్ణయాలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. 'సితారే జమీన్ పర్'ను ఉదయం 9గంటల కన్నా ముందు ప్రదర్శించకూడదు. తెల్లవారుజామున 4 గంటల షోలను ప్రదర్శించొద్దని ఆమిర్ చెప్పినట్లు తెలుస్తోంది.

దేశవ్యాప్తంగా ఉన్న అన్ని థియేటర్లకు ఈ నిబంధనను పంపినట్టు సమాచారం. టికెట్ ధరలు కూడా అందరికీ అందుబాటులో ఉండేలా చూడాలని ఆయన సూచించినట్లు సమాచారం. వారాంతంలో మాత్రమే ధరలు పెంచుకోవాలని చెప్పినట్టు తెలుస్తోంది. అది కూడా అందరికీ అందుబాటు ధరల్లోనే ఉండాలని చెప్పారట. సింగిల్ స్క్రీన్ థియేటర్లు రోజంతా సితారే జమీన్ పర్‌ను మాత్రమే ప్రదర్శించాలని వేరే సినిమాను ప్రదర్శించకూడదని ఆమిర్ చెప్పినట్లు సమాచారం. ఇక ఈ సినిమాను ఓటీటీలో విడుదల చేయకూడదని ఆమిర్ భావించినట్టు ఇప్పటికే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఓ భారీ ఆఫర్‌ను కూడా తిరస్కరించినట్టు తెలుస్తోంది.

'సితారే జమీన్ పర్' హక్కులు సొంతం చేసుకోవడం కోసం ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో ఆసక్తి కనబరిచిందట. సుమారు రూ.120 కోట్ల డీల్‌తో ముందుకురాగా.. ఆమిరాఖాన్ మాత్రం దానికి సుముఖత వ్యక్తం చేయలేదని టాక్. దీన్ని ఎనిమిది వారాల తర్వాత తన యూట్యూబ్ ఛానల్లో అందుబాటులోకి తీసుకురావాలని చిత్రబృందం భావిస్తున్నట్టు తెలుస్తోంది.